# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 5, మార్చి 2024 | 16 పేజీలు


## డిపిఓ భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

- డిపిఓ కార్యాలయన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిలాలో నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయ సముదాయన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు.


2లో...

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు

- వాహనదారుల వెంటపడి దాడులు
- రోడ్డు వెంట వెళ్తున్న ప్రజలపై దాడులు
- పశువులపై దాడితో మృత్యువాత
- రాత్రిలో గుంపులు గుంపులుగా రోడ్లపై అరుపులు
- కుక్కల అరుపులతో నిద్ర పోవడం లేదని కాలనీవాసుల ఆవేదన
- గతంలోనే కుక్కలను నియంత్రణ చేస్తామని అధికారులు హామీ
- నేటికి అమలు కానీ వైనం
- భయాందోళనలో ప్రజలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: వీధి కుక్కలు చిన్నారులపై, మనుష్యులపై, పశువులపై, వాహనదారులను వెంబడిస్తూ దాడులు చేసి గాయపర్చడంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కొరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టీలు, 18 మండలాలతో పాటు రెండు కొత్త మండలాలలో వీధి కుక్కల బెడద ఎక్కువ కావడంతో పాటు పశువులపై దాడులు చేసి గాయపర్చడంతో అవి తీవ్ర గాయలపాలై మృతి చెందుతున్నాయి. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లుతున్న మనుష్యులపై దాడి చేయడంతో తీవ్ర గాయల పాలవుతున్నారు.

2 లో..





## ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందిస్తాం



- అధికారులు కాలువల వెంట అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్

మంథని - ప్రభాతవార్త: జిల్లాలోని మంథని మండలంలోని ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించే వరకు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ అన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కలెక్టర్ సోమవారం డి-83 కెనాల్ వెంటన ఆయన రాఘవాపూర్, గుండారం, బేగంపేట కెనాల్ ద్వార వస్తున్న సాగునీటిని ఆయన పరిశీలించారు.

2 లో..

## తక్కలపల్లిలో పట్టపగలే యువకుడి దారుణ హత్య



- యువతి కుటుంబంపై కత్తితో దాడి....
- ప్రతిఘటనలో ప్రేమికుడు హతం
- ముగ్గురికి తీవ్ర గాయాలు... ఆసుపత్రికి తరలింపు

2లో...

మల్యాల, ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో సోమవారం పట్టపగలే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటనకు ప్రేమ వ్యవహారమే కారణమని భావిస్తున్నారు. పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన భోగ మహేష్ (27) అనే యువకుడు సోమవారం మధ్యాహ్నం మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో ఉంటున్న తాను ప్రేమిస్తున్న యువతి ఇంటికి వెళ్ళిన సందర్భంలో సదరు యువకుడు యువతి కుటుంబ సభ్యులతో మాటమాటా పెరిగి ఘర్షణకు దారి తీసినట్టు తెలిసింది.

## కారు దిగి కాంగ్రెస్‌లోకి చేరిన కార్పొరేటర్లు

- రామగుండం కార్పొరేషన్‌లో బిఆర్ఎస్‌కు భారీ షాక్
- మేయర్‌తో సహా మరో 13 మంది కార్పొరేటర్ల చేరిక
- గాంధీ భవన్ వేదికగా కండువాలు కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్ మున్షి

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం కార్పొరేషన్‌లో బిఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. బిఆర్ఎస్‌కు చెందిన రామగుండం మేయర్ సహా 13 మంది కార్పొరేటర్లు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా ఈ చేరిక జరిగింది.



2లో...

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు

మొదటి పేజీ తరువాయి..

అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లుతున్న ద్విచక్ర,వాహనాలతో పాటు, పెద్ద వాహనాల వెంట పడి తరుముతున్నాయి. భారీ వాహన దారులకు ప్రమాదాలు జరుగడం లేదు కానీ ద్విచక్రవాహన దారులను వెంబడించడంతో భయభ్రాంతులకు గురై వాహనం నుండి కింద పడి పోవడం కుక్కలు కింద పడ్డ వాహనదారులపై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలౌతున్నారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణనగర్, బైపాస్ రోడ్డు, అరవింద్ నగర్, సాయిబాబా గుడి, విద్యానగర్, హనుమాన్ వాడ, విజయపురి, గొవిందుపల్లే, బాలాజీటాకీస్, గాంధినగర్, దరూర్‌క్యాంప్, కాపువాడ, గణేషనగర్, భవాణినగర్, బుకవాడ, శివవీధి, పోచమ్మవాడ, జంబిగద్దె, అశోక్‌నగర్, బైపాస్ రోడ్‌తో పాటు తదితర ప్రాంతాలలో వీది కుక్కలు రోడ్లపై సంచరిస్తూ గుంపులుగా, గుంపులుగా ఉంటు దాడులు చేస్తున్నాయి. అనేక ప్రాంతాలలో చిన్నారులపై, పెద్దలపై, దాడులు చేయడంతో తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాత్రి సమయంలో ఇతర ప్రాంతాలకు వెళ్లి రోడ్డు వెంట వచ్చే సమయంలో గుంపులుగా వెంటపడటం, రాత్రి సమయంలో అన్ని ఒకేసారి అరవడంతో రాత్రిలో నిద్రలు పోవడం లేదని ఆయా వార్డుల ప్రజలు పేర్కొంటున్నారు.అంతే కాకుండా జగిత్యాల జిల్లా లోని అన్ని మండలాల్లో కోరుట్ల, రాయికల్ కథలాపూర్ మండలంలో గతంలో గంభీర్‌పూర్ గ్రామంలో గొర్రెలపై దాడి చేయడంతో సుమారు 22 గొర్రెలు మృతి చెందినాయి. రాయికల్ మండలంలోని బోర్నపల్లి, జగన్నాత్ పూర్ గ్రామంలో పశువులు, గొర్రెలపై దాడి చేయడంతో 20 వరకు మృతి చెందాయి. మల్యాల మండలంలోని ముత్యంపేటలో, పెగడపల్లి మండలంలోని దీకొండ. వెల్గటూర్ మండలంలోని ముత్తునూర్, రాంనూర్, చేగ్యాం తదితర గ్రామాలలో పశువులు, గొర్రెలు మేకలపై దాడి చేసి గాయపర్చగా అందులో కొన్ని మృతి చెందినాయి.. జగిత్యాల రూరల్ మండలంలోని హన్మాజీపేట, ధరూర్, సోమన్ పెల్లి, గొల్లపల్లి మండలంలోని లొత్తునూర్, రాఘవపట్నం, వెనుగుమట్ల, శెకల్ల గ్రామాలలో పశువులను గాయపర్చగా రైతులు ఆ పశువులకు వైద్య చికిత్సలు అందించారు.అలాగు ధర్మపురిలో, సందయ్యపల్లే, పాశిగాం గ్రామంలో మనుష్యులపై . పశువులపై కుక్కలు దాడి చేయడంతో తీవ్రగాయలు అయినాయి. ఈ కుక్కల దాడులలో అనేక పశువులు, గొర్రెలు, మేకలు మృత్యువాత పడ్డాయి. అలాగే చిన్నారులపై దాడి చేయడంతో చికిత్స పొందుతున్నారు. కాగా గతంలో జగిత్యాల పట్టణంలో వీది కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని ప్రజావాణిలో పిర్యాదు చేయగా గతంలో పనిచేసిన కలెక్టర్ జి. రవి స్పందించి పట్టణంలో విచ్చల విడిగా తిరుగుతు గాయపర్చుతున్న వీది కుక్కలను పుట్టుక శాతాన్ని నిర్మూలించడానికి పశువైద్య శాస్త్ర చికిత్సల నిపుణుల బృందంతో ఆపరేషన్లు చేయించి వీది కుక్కల పుట్టుక శాతాన్ని తగ్గిస్తానని తెలిపాడు.ఇప్పటికీకుక్కలను తరలించడంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఇప్పటికైనాసంభందిత అధికారులు గుర్తించి జగిత్యాల జిల్లాలోని వీది, పిచ్చి కుక్కల బెడద నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



కుక్కలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.

**యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, 8వ వార్డు జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని గణేష్‌నగర్‌లో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ మా వీధి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.పిల్లలు ఒంటరిగా బయట కనబడితే వారిని కరుస్తున్నవి.రాత్రిపూట వాటి అరుపులకు నిద్ర సరిగా పోలేకపోతున్నాము.వీధికుక్కలను తరలించాలని మా వార్డు కౌన్సిలర్ ఎన్ని విన్నపాలు చేసిన ఫలితం శూన్యం.ప్రభుత్వం వెంటనే స్పందించి వీధి కుక్కలను తరలించాలి.

**కుక్కలు రెండు రోజులకొకరిని కరుస్తున్నాయి**

**శ్రీరాముల సుదర్శన్,సిటిమెన్ టేలర్,జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని,వీటితో ప్రతి రోజు వాహనాల వెంట పడటం,భయభ్రాంతులకు గురిచేయడం,క్రిందపడ్డ వారిని కరవడంతో పాటు సుమారు రెండు రోజులకొకరిని కరుస్తున్నాయని,చిన్న పిల్లలు రోడ్ల వెంటపోతే కుక్కలను చూసి చిన్నారులు వరుగెత్తడంతో వారి వెంట పడి కరుస్తున్నాయని,అది చూసి ప్రక్కన ఉన్నవారు కుక్కలను తరిమివేయడంతో పోతున్నాయని,ఆ సమయంలో ఎవరు లేకపోతే చిన్నపిల్లలను ఎక్కువగా కరవడంతో మృత్యువాత పడే పరిస్థితులు ఉంటాయని అంతే కాకుండా రాత్రి సమయంలో గుంపులు గుంపులుగా ఉంటూ అరవడం,ఏడువడంతో రాత్రులు నిద్ర పోవడం లేదని,ఈ వీధి కుక్కలతో చాలా ఇబ్బందిగా ఉన్నదని అంతే కాకుండా వీటికి వార్డులలో నీరు దొరకక అన్నం దొరకడం లేదని,వెంటనే సంబందిత అధికారులు స్పందించి చిన్నారులను,మనుషులను ఇబ్బంది పెడుతున్న ఈ వీధి కుక్కలను పట్టణం బయటకు తరలించి,ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి,కుక్కలకు శాస్త్ర చికిత్స చేసి సంతానం పెరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆయకట్టు చివరి రైతులకు సాగునీరు అందిస్తాం

మొదటి పేజీ తరువాయి..

ఎస్సారెస్పీ కాలువ నుండి గుండారం చెరువుకు 200 క్యూసెక్కుల నీరు దిగువ బేగంపేట చెరువు నుండి 350 క్యూసెక్కుల నీరు రైట్ సైడ్ కెనాల్ ద్వార మంథని ముత్తారం రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించే లక్ష్యంగా సాగునీటి అధికారులు, రెవెన్యూ అదికారులు పనిచేయాలని ఆయన అదేశించారు. అదేవిధంగా నీటిని ఎక్కడ ఇతరులు తస్కరించకుండా అన్నిశాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రస్తుతం సాగునీరు మంథని ప్రాంతానికి చేరిందని రానున్న 18 గంటలు వ్యవసాయ,నీటిపారుదల శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా రాబోయే రెండు తడుల్లో సైతం చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ బలరామ్, డిఇఇ రమేష్, ఈఈ కొప్పూరి రాజేందర్, కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి కొమురయ్యగౌడ్, ముస్త్యాల శ్రీనివాస్, ఆకుల ఓదెలు, పర్వేన మోహన్‌యాదవ్, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

చివరిభూములకు సాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకోండి

**- జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి**

ఎస్సారెస్పి ఆయకట్టు చివరి భూములు మంథని మండలంలో ఉండటంతో వాటికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించే విధంగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్‌ను సోమవారం జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి డి-83కెనాల్‌కు సాగునీరు విడుదల చేసినను పైన ఉన్న రైతులు నీటిని కిందివరకు రానీయటం లేదని ఆయన పేర్కొన్నారు. దీనివిషయంలో అధికారులు చర్యలు తీసుకుని ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించే విధంగా చూడాలని ఆయన కోరారు.



# కారు దిగి కాంగ్రెస్‌లోకి చేరిన కార్పొరేటర్లు

మొదటి పేజీ తరువాయి..



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నాయకత్వంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన వీరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు సమక్షంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తోపాటు కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్ , సాగంటి శంకర్, వేగోళపు రమాదేవి శ్రీనివాస్, ఇంజపురి పులేందర్, దుబాసి లలిత మల్లేష్, తాళ్ల అమృతమ్మ రాజయ్య, కలువల శిరీష సంజీవ్, కొమ్ము వేణు, జెట్టి జ్యోతి రమేష్, గణ్ముక్కుల మహలక్ష్మి తిరుపతి, నీలం పద్మ గణేష్, బాలరాజ్‌కుమార్, మేకల సదానందం తదిరులున్నారు.

## డిపిఓ భవనం ప్రారంభానికి

# సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి..



సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడో తేదిన సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని అందుకు తుది దశలో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎస్పి ఛాంబర్, గ్రీవెన్స్ సెల్ హాల్, సిసి కెమారాల కమాండ్ కంట్రోల్ రూం, మీటింగ్ హాల్, రిసెప్షన్ కౌంటర్, వివిద విభాగాల గదులను పరిశీలించి గారెనింగ్,లైటింగ్ తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని అదికారులకు ఆదేశించారు.అనంతరం రెండవ బైపాస్‌లోని అపెరల్ పార్కులో పారిశ్రామిక వేత్తలకు కేటాయించనున్న షెడ్లను పరిశీలించారు.సిరిసిల్లలోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు.అక్కడ చేపటాల్సి న పనులపై జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం సూచించారు. వీరి వెంట ట్రైని ఎస్పి రాహుల్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, పంచాక్షరి,డిఆర్‌వో శేషాద్రి మున్సిపల్ కమిషనర్ లావణ్య, మైనింగ్ ఏడి రఘుబాబు, ఫైర్ ఆఫీసర్ వెంకన్న , డిఎస్పి నాగేంద్రచారి, భీంశర్మ, సిఐ రఘుపతి, కరుణాకర్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి, తహశీల్దార్ షరీఫ్ మోహినుద్దీన్,హౌసింగ్ బోర్డ్ ఏఈ రాజశేఖర్, తదితరుల పాల్గొన్నారు.



## తక్కలపల్లిలో పట్టపగలే యువకుడి దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి..

కాగా మహేష్ తన వద్ద ఉన్న కత్తితో వారిపై దాడి చేసేందుకు ప్రయత్నించిన క్రమంలో యువతి తాతమ్మ, తల్లి అతనిపై మూకుమ్మడిగా దాడి చేసినట్లు తెలిసింది. అయితే కత్తిని చేతి నుండి లాక్కునేందుకు యువకుడిని లాగిన క్రమంలో ముగ్గురికి గాయాలైనట్లు అదే సమయంలో పెనుగులాటలో మహేష్ కిందపడి పోయినట్లు దీంతో కుటుంబ సభ్యులంతా అతనిపై బండరాళ్లతో దాడి చేయడంతో మహేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా యువకుడు గత రెండేళ్లుగా ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపిస్తూ యువతి కుటుంబ సభ్యులు సైతం పలుసార్లు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కౌన్సిలింగ్ ఇచ్చి పంపినట్లు తెలిసింది. ఇదే క్రమంలో మహేష్ యువతి ఇంటికి వచ్చి వాగ్వాదానికి దిగగా ఇరువర్గాల ఘర్షణలో హత్యకు దారి తీసినట్లు భావిస్తున్నారు. కాగా ఈ సంఘటనలో గాయపడ్డ యువతి కుటుంబ సభ్యులైన అన్నందాసుల నర్సయ్య, భార్య సరోజతో పాటు యువతి తల్లి సత్తవ్వను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి జగిత్యాల డిఎస్‌పి రఘు చందర్, మల్యాల సిఐ దామోదర్ రెడ్డి పరిశీలించగా మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి



ధర్మపురి, ప్రభాతవార్త :
మండలంలోని లక్ష్మీపూర్ గ్రామం పెద్దగుట్ట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణారెడ్డి పరిశీలించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలతోట మాట్లాడారు. వేసవి కాలం దృష్ట్యా కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలని, నెలల తరబడి కూలీ డబ్బుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని లక్ష్మీపూర్ ఎంపిటిసి లావణ్య, జలపతి అన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చేవారు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని గతంలో వారం వారం చెల్లింపులు జరిగేవని ఇప్పుడు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని ఉపాధి హామీ పనికి రావాలంటేనే ప్రజలు విముఖత చూపుతున్నారని ఇకనైనా వారి కూలీ డబ్బులు తొందరగా వచ్చే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆకుల సత్తయ్య, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## బావిలో పడి మహిళ మృతి



మానకొండూర్, ప్రభాతవార్త :
మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన కుంభాల రామలక్ష్మి(61)అనే మహిళ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందినట్లు సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు రామలక్ష్మి బహిర్భూమికి వెళ్తుండగా ఒడ్డుజారి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందినట్లు తెలిపారు. వ్యవసాయ బావిలో నుండి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. మృతురాలి కుమారుడు ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిరుపేద అనాధ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ..

వీణవంక, ప్రభాత వార్త:
చదువు ద్వారానే సమాజంలో మంచి మార్పు వస్తుందని భావించిన యుప్ టివి అధినేత వీణవంక గ్రామవాసి పాడి ఉదయనందన్ రెడ్డి నిరుపేద, అనాథ విద్యార్థులకు ప్రతి ఏటా స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా వీణవంక మండల కేంద్రంలోని 220 మంది విద్యార్థులకు సోమవారం 4,40,000 రూపాయలను ఉపకార వేతనాలను అందించినట్లు మండల బ్రైట్ లైఫ్ కో ఆర్డినేటర్ తాళ్ళపల్లి కుమారస్వామి తెలిపారు. ఈ డబ్బులను విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యార్థులకు నెల నెల అందుతున్న ఉపకార వేతనాలను వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దళిత బంధు బాధితుల రౌండ్ టేబుల్ సమావేశం..



జమ్మికుంట, ప్రభాత వార్త:
దళిత బంధు రెండవ విడత డబ్బులు రాని బాధితులు సోమవారం జమ్మికుంట పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీలలో పనిచేస్తున్న దళిత నాయకులు పార్టీలకు అతీతంగా హాజరయ్యారు. ఈ సమావేశంలో దళిత బంధు రెండవ విడత సకాలంలో రావడం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి మన జాతి అభ్యున్నతికి పాటుపడేలా కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబాల ప్రభు, దళిత నాయకులు తిప్పారపు సంపత్, పర్లపల్లి రమేష్, మేకల రమేష్, మేకల రవీందర్, ఆకినపల్లి శిరీష ప్రవీణ్, రాజేష్ ఠాకూర్, సిరిపురం వేణు, తూర్పాటి రాజు, ఇల్లందుల శ్రీనివాస్, దళిత బంధు సాధన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఏబూసి శ్రీనివాస్



జమ్మికుంట, ప్రభాత వార్త:
మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఏబూసి శ్రీనివాస్‌ను నియమించారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఏబూసి శ్రీనివాస్ ను ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియమించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ విచ్చేసి నియామక పత్రాన్ని ఏబూసి శ్రీనివాస్ కు అందజేశారు. ఎన్‌జీవో ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విట్టల్, మున్నూరు కాపు ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్‌లు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ శాలువాతో రాష్ట్ర కార్యదర్శిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, శరత్, జగిత్యాల జిల్లా రమేష్, చందు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చికెన్ వ్యర్థాలు



ధర్మపురి, ప్రభాతవార్త :
మండల కేంద్రం నుండి గుంజపడుగు వెళ్లే రోడ్డులో చికెన్ వ్యర్థాలు రోడ్డు ప్రక్కన పడేయడం వల్ల రోడ్డు దుర్వాసన వెదజల్లడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం నుండి గుంజపడుగు గ్రామం వైపు నుంచి ప్రజలు నిత్యం పనుల నిమిత్తం వస్తూ, పోతూ ఉంటారు. మండల కేంద్రంలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను రాత్రి వేళల్లో తెచ్చి రోడ్డు ప్రక్కకు వేయడంతో అక్కడకు కుక్కలు చేరుకొని, ఈ వ్యర్థాలను రోడ్డు పైకి లాక్కొని రావడంతో వాహనదారులు దుర్వాసనతో పాటు కుక్కల భయానికి తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇప్పటికైనా చికెన్ సెంటర్ల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను దూరం పడేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

## కేపీఎల్ టోర్నీ విజేత సన్‌రైజర్స్



కోరుట్ల, ప్రభాతవార్త
కోరుట్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 4వ క్రికెట్ టోర్నీ విజేతగా సన్‌రైజర్స్ జట్టు నిలిచింది. సుమారు నెల రోజుల పాటూ సాగిన కేపీఎల్ టోర్నీలో సోమవారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్‌లో సన్‌రైజర్స్ జట్టు రాయల్ కింగ్స్ జట్టుతో తలపడగా, ఈ ఫైనల్ మ్యాచ్‌లో సన్ రైజర్స్ విజేతగా నిలువగా, గెలిచిన జట్టుకు రూ. 70వేల ఫ్రైజ్ మనీ, ట్రోఫీని, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ. 35వేల ఫ్రైజ్‌మనీ, కప్‌లను బీఆర్ఎస్ పట్టణా ధ్యక్షుడు అన్నం అనిల్, కేపీఎల్ ఆర్గనైజర్స్ మోయిజ్ షబ్బీర్, మోసిన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, సలహాదారు బోయిని సత్యం, నిర్వాహకులు మార్త శివకుమార్, సీనియర్ పీఏటీ, కేరళా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ.బారీ, సలీంఫారుఖీ, బాలరాజు, ఎండి.రఫీ, అబూబకర్, అస్లాం పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పురపాలక సంఘంలో ప్రజాపాలన సేవా కేంద్రం



చొప్పదండి ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం పురపాలక సంఘంలో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. ఈ సేవ కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులు గతంలో దరఖాస్తు చేసుకున్నవాటికి సంబంధించి ఏమైనా సవరణలు ఉంటే సేవా కేంద్రంలో సంప్రదించాలని కోరారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవా కేంద్రం పట్టణప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తుదారులు దరఖాస్తుతోపాటు పాస్‌పోర్టుసైజ్ ఫోటో, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కరెంటుబిల్లు, గ్యాస్ బిల్లు, తప్పక జతచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, వార్డు కౌన్సిలర్లు కొట్టె అశోక్, కొత్తూరి మహేష్, మున్సిపల్ మేనేజర్ బి. ప్రశాంత్‌కుమార్, పలువురు మున్సిపల్ సిబ్బంది, నాయకులు మహేశుని మల్లేశం, పెరుమాండ్ల గంగయ్య, నలుమాచు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పడ్డ గుంత-పట్టించుకోని అధికారులు



మానకొండూర్, ప్రభాతవార్త :
కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి అయిన మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువుకట్ట సమీపంలో మూలమలుపు వద్ద పడ్డ గుంతతో వాహనదారులకు ప్రమాదం పొంచిఉంది. ప్రధాన రహదారిపై గుంతపడి రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకముందే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గుంతను పూడ్చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ నేతను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పార్నంది కిషన్ భార్య ఇటీవల గుండెపోటుతో మరణించగా, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హైదరాబాద్‌లో సోమవారం పార్నంది కిషన్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# 2వందల యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులు అర్హులు

## 12,744వేల గృహ జ్యోతి లబ్దిదారులు

### : విద్యుత్ ఏఈ అర్జున్

రాయికల్, ప్రభాతవార్త

2వందల యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకానికి అర్హులని విద్యుత్ ఏఈ అర్జున్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ అర్జున్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల పూర్తిగా చెల్లించిన 2వందల యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకానికి అర్హులన్నారు. పట్టణంతో పాటూ మండల వ్యాప్తంగా 12వేల 744మంది గృహజ్యోతి లబ్దిదారులు ఎంపికయ్యారన్నారు. మార్చి నెల నుండి 0బిల్లుతో కూడిన విద్యుత్ చీటిని అధికారులు లబ్దిదారుల ఇండ్ల వద్ద అందిస్తారన్నారు. రేషన్ కార్డు ఉండి జీరో బిల్లు



రానివారు, ప్రజాపాలనలో దరఖాస్తుల సవరణకు, నూతన లబ్దిదారుల దరఖాస్తుకు రాయికల్ పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో, మండల ప్రజలు ఎంపిడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన కౌంటర్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొయ్యాడి మహిపాల్, నాయకులు ఎద్దండి దివాకర్, బత్తిని నాగరాజు, రవీందర్‌రెడ్డి, షంషీర్, మొబిన్, భూమయ్య, నరసింహారెడ్డి, గంగాధర్, రవి, రమేష్, మసూద్, నరేష్, దిలీప్, లక్ష్మీనారాయణ, రామ్, రాజేష్, గోపాల్, మల్లేశం, రాజేష్, రాజీవ్, శివ, సంతు, మురళి, వేణు, రాజేందర్, సాయి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.




## అయోధ్యలో కోరుట్ల పట్టణ మహిళలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణానికి చెందిన మహిళలు రాముల వారి దర్శనం చేసుకొని కాశీకి పట్టణానికి బయలు దేరారు. కోరుట్ల మహిళా భక్తులు కౌన్సిలర్ మాడవేని నరేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా రాముల వారి, హనుమంతుని, కాశీలో గంగ, భైరవుని, కాశీ విశ్వేశ్వరుడు శివుని దర్శనం చేసుకొని గంగ హారతిలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మాడవేని స్వప్న, కార్యవర్గ సభ్యులు గాలి లతలతో పాటూ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పొంది లక్ష్యాలను సాధిస్తున్న అక్కాచెల్లెలు



మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రానికి చెందిన గుడిసె లక్ష్మణ్ గంగా లక్ష్మిల కుమార్తెలు ఇద్దరు పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం పట్ల స్థానికులు ప్రశంసిస్తున్నారు. లక్ష్మణ్ రెండో కూతురు సౌజన్య ఇటీవల విడుదలైన గురుకుల పాఠశాల నియామక పరీక్ష టిజిటి బయోసైన్స్‌లో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించింది. ఈ మేరకు హైదరాబాద్ ఎల్బీనగర్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సౌజన్య నియామక పత్రాన్ని పొందారు. కాగా ఈమె సోదరి గౌతమి సైతం 2018 డిఎస్‌సి ఫలితాలలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించింది. ఇద్దరు అక్కచెల్లెలు తల్లిదండ్రుల కలలను నిజం చేస్తూ తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం, ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించడం పట్ల పలువురు అభినందించారు.

## గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



కోరుట్ల, ప్రభాతవార్త

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కరీంనగర్ ఈ నెల 10న వీ-కన్వేన్షన్‌లో నిర్వహించే గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుట్ల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉత్కం వెంకటిగౌడ్, గౌడ సంఘ గౌరవాధ్యక్షుడు పడాల నారాయణగౌడ్‌లు కోరారు. ఈ కార్యక్రమానికి గౌడ జాతి బిడ్డ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమనేత, పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాల్గొననున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుంట నారాయణగౌడ్, కోశాధికారి పంజాల వెంకటరాజంగౌడ్, ఉపాధ్యక్షుడు సుదవేణి మహేష్‌గౌడ్, సభ్యులు రాజాగౌడ్, సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌గౌడ్, లక్ష్మీరాజంగౌడ్, నారాయణగౌడ్, శేఖర్‌గౌడ్, తిరుమల్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై అవగాహన



రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో 5వ అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజుల్లో షెడ్యూల్‌లో భాగంగా తల్లులకు మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ ఏలేటి సుజాత అంబులెన్స్ 108, గర్భిణీ బాలింతల సేవల కోసం 102, దివ్యాంగుల హెల్ప్‌లైన్ నెంబర్ 15532, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, పోలీసు హెల్ప్ లైన్ నెంబర్ 100, వయోవృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930లపై అవగాహన కల్పించి, సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సుమలత, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ చేయడం లేదంటూ వినతి



రాయికల్, ప్రభాతవార్త

రాయికల్ పట్టణంలో గత నెల రోజులుగా చెత్త సేకరణ జరగడం లేదని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ 9 వార్డు కౌన్సిలర్ శ్రీరాముల సువర్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో రోడ్లు, డ్రైనేజీ పరిశుభ్రత చేయడం లేదని, దీంతో ప్రజలు దుర్గంధంతో దోమల బెడదలతో అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి ప్రజలను అవస్థలను తొలగించాలని కోరారు.

## కరాటే పోటీలో కేపీఎస్ విద్యార్థుల ప్రతిభ




కోరుట్ల, ప్రభాతవార్త

వేములవాడ పట్టణంలో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 4వ తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ -2024లో కోరుట్ల పబ్లిక్ స్కూల్‌కు చెందిన 10మంది విద్యార్థులు పాల్గొని పలు విభాగాల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అక్షర, అనన్య, తేజస్వి, మనోజ్ఞ, శ్రీహితలు గోల్డ్ మెడల్, వైష్ణవి, వాగ్దేవిలు సిల్వర్, నిత్యప్రియశ్రీ బ్రాంజ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ అభినందిస్తూ అమ్మాయిలు తమ స్వీయ రక్షణకై కరాటే పట్ల ఆసక్తితో పాటూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం అభినందనీయమన్నారు.

## కరాటేలో రాయికల్ మండల విద్యార్థుల ప్రతిభ



రాయికల్, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా మందమర్రిలో కియో జపాన్ సోటోకన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ 7వ నేషనల్ లెవల్ కరాటే అండ్ కుంగ్ ఫూ ఓపెన్ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, ప్రవీణ్ వద్ద శిక్షణ పొందిన 12మంది విద్యార్థులు స్పారింగ్, కటాస్ అంశాలలో బంగారు, వెండి పతకాలు సాధించగా, వారికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులు సుశాంక్, శశాంక్, హంసిత్, దీక్షిత్, కండ్లపల్లి శశాంక్, యశ్వంత్, సాత్విక్, ప్రహర్షిత, శాన్వి, సాహితీ, సాత్విక్, శ్రీకృతి, నేహాలను పలువురు అభినందించారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**ధర్మపురి, ప్రభాతవార్త :**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని ధర్మపురి మండల కేంద్రంలో సోమవారం స్థానిక ముదిరాజ్ కాలనీలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకుంటే బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. విద్యుత్ పోల్స్‌కు సంబంధించి ఎక్కడైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో ధర్మపురిలో తాగునీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగా తాగునీటి సమస్య లేకుండా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రూ.1 కోటి నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయడం జరుగుతుందని ఇల్లులేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, విద్యుత్ శాఖ ఎస్ఇ సత్యనారాయణ, స్థానిక తహశీల్దార్ కృష్ణచైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, సంగనబట్ల సంతోషి, జక్కు పద్మ, గరిగె అరుణ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఒకటో తేదినే వేతనాలు-పెన్షన్ల చెల్లింపు ఓ చరిత్రనే

**తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి**

**హరి అశోక్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఈనెల ఒకటో తేదినే ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో వేతనాలు, పెన్షన్లు అందించడం ఓ చరిత్రగా పేర్కొంటూ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్రకార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ 24 నెలల్లో మొట్టమొదటిసారిగా



ఈనెల ఒకటో తేదినే జీతాలు, పెన్షన్లు ఇచ్చార న్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి టిపిసిఎ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్యలు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిల దృష్టికి తేవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు, ఉద్యోగులకు, పెన్షనర్లకు, జర్నలిస్టులకు అందించాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి, ఉపాధ్యాక్షులు వి.ప్రకాష్‌రావు, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్‌రావు, కొయ్యడ సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, నాయకులు మధుసూదన్‌రావు, ఎండి యాకూబ్, నారాయణ, దేవేంధర్‌రావు, ప్రసాద్, నర్సయ్య, హనుమండ్లు, పబ్బాశివానందం, రాజ్‌మోహన్, కండ్లే గంగాధర్, దిండిగాల విట్టల్, కె.గంగారెడ్డి, కమల, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు జ్ఞాపకార్థం బాడీ బ్రీజర్ గ్రామానికి అందజేత

**కొడిమ్యాల, ప్రభాతవార్త :**



కొడిమ్యాల మండల చెప్యాల గ్రామానికి చెందిన చిలుపూరి మహేష్, ప్రశాంత్ గార్ల తల్లిదండ్రులు క్రీ.శే. చెలుపూరి చంద్రయ్య మోహిని జ్ఞాపకార్థం గ్రామానికి బాడీ బ్రీజర్‌నువారి కుమారులు చెలుపూరి మహేష్, ప్రశాంత్ గ్రామానికి స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, మిత్రులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఊట్కూరు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గుంటి ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి అజయ్, గ్రామ నాయకులు వడ్లకొండ బుచ్చి రాములు, గోపాల్‌రెడ్డి, నాగరాజు, తిరుపతిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, తిరుపతి, శంకర్, సతీష్, మణికంఠ, మధు, సత్తిరెడ్డి, ఎ ాగర్, తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**కొడిమ్యాల, ప్రభాతవార్త :**



కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని కొడిమ్యాల మండల కేంద్రంలో విద్యుత్ అధికారులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ప్రారంభించారు. గృహ అవసరాల కోసం ఉపయోగించే విద్యుత్ 200 యూనిట్ల వరకు ఉచితంగా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఎంపిటిసి సభ్యురాలు జామల్పూరి రాజేశ్వరిరాజేంధర్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడుమల సుప్రియరెడ్డి, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం సునీతరెడ్డి, నాయకులు చిలువేరి ప్రసాద్, జితేంధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు సుల్తాన్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు సింగిరెడ్డి సురేంధర్, చిట్యాలపల్లి కళ్యాణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవం



**ధర్మపురి, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో ముందస్తుగా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో స్త్రీ సగభాగం అని అన్నింటా స్త్రీకి సమానత్వంమె మన ప్రగతికి మూలం అన్నారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న హింసను వివరిస్తూ వాటిని అరికట్టె విధానాలను వివరించి మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకించి మహిళలకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. లైంగిక, గృహ హింసకు గురైన బాధితులు అత్యవసర సమయంలో 181, 1098 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, సఖివన్ స్టాప్ సెంటర్ సైకో సోషల్ కౌన్సిలర్ గౌతమి, శారద అంగన్వాడీ టీచర్లు ఉమా, సరోజన, అనంతలక్ష్మి, విజయ, హరిప్రియ, జమున, ఎఎన్ఎమ్ రజిత, ఆశ వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మహిళలకు అవగాహన

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, లింగ వివక్షత, చిన్న పిల్లలపై హింసపై అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. మహిళల, పిల్లల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళలు, పిల్లలపై జరిగే అకృత్యాల నివారణకై ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేశారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమెన్ హెల్ప్ లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నెంబర్‌లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, నీలవేణి, మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ధరఖాస్తులకై ముగిసిన గడువు



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

నేషనల్ హెల్త్ మిషన్ కింద జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో పారా మెడికల్ సిబ్బంది ఖాళీల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానించగా, సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు ధరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనుంది. ఇందులో ఎఎన్ఎంతో పాటు ల్యాబ్ టెక్నిషియన్ పార్మాసిస్టు తదితర పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానించారు. గడువు నేటితో ముగియనున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం వద్ద అభ్యర్థులు ధరఖాస్తులు అందించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అభ్యర్థులు క్యూలైన్‌లో నిరీక్షిస్తున్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నాగాలయ దేవాలయంలో పూజలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

రఘురాములకోట గ్రామంలో నాగాలయ దేవాలయంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పూజలలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నాగాలయ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యక్తిగతంగా ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తానని తెలిపారు. తిమ్మాపూర్ రఘురాములకోట గ్రామం చుట్టూ గతంలో రోడ్డు భవనాల శాఖమంత్రిగా అవకాశం రావడంతో అప్పుడే చేసుకున్నామని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మాస్టర్‌ప్లాన్ పట్టణానికి పరిమితి జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.



# మెట్‌పల్లి వార్త



## ప్రజాపాలన సేవా కేంద్రాలు ప్రారంభం



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజాపాలన సేవా కేంద్రాలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ టి.మోహన్ మాట్లాడుతూ ఆరవ వార్డు అంబేద్కర్ సంఘ భవనంలో, పదో వార్డు రెడ్ క్రాస్ బిల్డింగ్‌లో, 15వ వార్డు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు మీకు ప్రభుత్వం నుండి వచ్చే లబ్ది రానిచో ఏవైనా తప్పులు ఉన్నచో సరిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ అక్షయ్, ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు మోహన్‌రెడ్డిలు కోమటి కొండాపూర్ గ్రామ శివారులో గోదావరి నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్లలో తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమవారం తెలిపారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

## కొప్పుల శంకర్‌కు బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు



గోదావరిఖని, ప్రభాతవార్త.

గత కొన్ని సంవత్సరాలుగా చైతన్య మానవ వేదిక అనే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆ సంస్థ ద్వారా పలు సేవలు అందించినందుకు గాను ఆ సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ వారు గోదావరిఖనికి చెందిన కొప్పుల శంకర్‌కు బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డును అందజేశారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డు అందుకోవడం పట్ల సంస్థ సభ్యులు మాదాసు శ్రీనివాస్, ముప్పు రవి కుమార్, నూతి సురేష్ కుమార్, వంశీ, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సకాలంలో ఇంటి పన్నులు చెల్లించండి పట్టణ అభివృద్ధికి సహకరించండి



- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్

## లక్కారంలో ఆధ్యాత్మికం వాతావరణం

- మూడవ రోజు చిరుతల రామాయణం

- ప్రజలను ఆకట్టుకుంటున్న ప్రదర్శనలు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న చిరుతల రామాయణం ఆదివారం రాత్రి మూడవ రోజు ప్రదర్శన కొనసాగింది. రావణాసురుడు సీతను ఎత్తుకుపోతున్న దృశ్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనతో లక్కారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పులను ప్రకటించిన మాజీ సిఎంకు కృతజ్ఞతలు

- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించడం పట్ల రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. గులాబీ సైనికులంతా బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.

## మహిళలకు వివిధ రకాల పోటీలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ఆధ్వర్యంలో మహిళలకు వివిధ ఆటల పోటీలు, వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి తేది 07.03.2024 రోజున మహిళా దినోత్సవ వేడుకల రోజున సేవా భవన్ నందు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, సేవా మహిళలు పాల్గొన్నారు.

## ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ప్రవేశం కోసం జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మార్చి 11లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.నథానియల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చిన దరఖాస్తుల నుంచి మార్చి 14న లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 0878-2242208 నందు సంప్రదించాలని తెలిపారు.

## లెక్చరర్ ఉద్యోగానికి అర్హత పొందిన సిహెచ్ సాయి శిల్ప



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

గురుకుల రిక్రూట్‌మెంట్‌లో పట్టణంలోని 9వ వార్డులో ఉంటున్న మెరిట్ లిస్టులో రెండో స్థానంలో నిలిచి లెక్చరర్ ఉద్యోగానికి అర్హత పొందిన సిహెచ్ సాయి శిల్పను పలువురు అభినందిస్తున్నారు. గతంలో కూడ ఎస్‌జిటి ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియంలో, ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో పిఆర్‌టిగా, కూజ్ హండ్ ఒట్‌సెట్, పిజి ఇంగ్లీష్‌లో కూడ రాష్ట్రస్థాయి మెదటి రెండవ స్థానాలు సాధించారు.


## మల్లాపూర్‌లో బిజెపి నారిశక్తి వందన్



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కే ంద్రంలో నారిశక్తి వందన్ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోగ శ్రావణి సోమవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల బిజెపి ఉపాధ్యక్షుడు గుయ్య మల్లేష్, లవంగ శివ, శ్రీధర్, నాయకులు వేణు, పందిరి నాగరాజు, గడ్డం సత్తెమ్మ, ఎర్ర లక్ష్మీ, అంజమ్మ, శాంతక్క, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలో గృహజ్యోతి పథకం ప్రారంభం



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డబుల్ బెడ్ రూం అర్బన్ హౌసింగ్ కాలనీలో గృహలక్ష్మి పథకాన్ని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి పథకం ఉద్దేశ్యం మంచిదేనని దానిని ఉపయోగించాలని సూచించారు. స్థానిక కౌన్సిలర్ ఫర్జానా బేగం షకీర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం 93065 గృహ సర్వీస్‌లకు గాను 47997 మంది అంటే సుమారు 52శాతం గృహజ్యోతి పథకం కింద పొందుతున్నారని మెట్‌పల్లి డిఈ తిరుపతి తెలిపారు. ఇంకా నమోదు చేసుకొని వారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సుజాత, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, మెట్‌పల్లి ఎడిఈ మనోహర్, ఎఇ. శంకర్, ఏఈలు రవి, అమరేందర్, నవీన్, విద్యుత్ సిబ్బంది, బిల్లర్లు, 150 మంది లబ్దిదారులు పాల్గొన్నారు.

# అత్యాచారయత్నం కేసులో నింధితుడికి 10 ఏళ్ల జైలు

-శిక్షతో పాటు రూ.10 వేల జరిమాన

-తీర్పునిచ్చిన సిరిసిల్ల జడ్జీ ఎన్.ప్రేమలత

కోనరావుపేట,ప్రభాతవార్త:

మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 10 ఏళ్ళ కఠినకారాగార జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమాన విధిస్తూ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఫర్ ఎక్స్ పెడిషన్ ట్రయల్ అండ్ రేప్,పొక్సో యాక్ట్ కేసు కోర్టు న్యాయమూర్తి ఎన్.ప్రేమలత సంచలన తీర్పునిచ్చినట్లు ఎస్సై అంజనేయులు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2017 జూన్ 04న నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాలిక కుటుంబ సభ్యులకు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఎనగందుల వెంకటిని రిమాండ్‌కు తరలించి, కేసు విచారణ అధికారి రమేష్‌నాయక్, సీఐ విజయ్‌కుమార్ కోర్టులో చార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. ప్రస్తుత సీఎంఎస్ ఎస్సైలు శ్రీకాంత్,శ్రవణ్‌లతో పాటు కోర్టు కానిస్టేబుల్లు మోహన్, లతీఫ్ కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నరేందర్‌లు 16 మంది సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. స్పెషల్ పీపీ పెంట శ్రీనివాస్ వాదించగా కేసు పూర్వ పరాలను పరశీలించిన న్యాయమూరి ఎన్.ప్రేమలత నేరం రుజువు కావడంతో నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగారంతో శిక్షతో పాటు రూ.10 వేల జరిమాన విధించినట్లు ఎస్సై అంజనేయులు వివరించారు.

## ప్రాథమిక పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన




రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సామవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను 40 నమూనాలతో ప్రదర్శించారు.విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు బి వనజాదేవి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయురాలు స్నేహలత విధ్యార్థులకు గైడ్ గా వ్యవహరించారు.ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్వచర్ల వాస్తవ్యులు గుండా సుధాకర్ వారి కూతుర్లు గుండా మౌనిక,గుండా మానస లు దాదాపు 35వేల రూపాయల విలువగల స్కూల్ బ్యాగ్స్ ని వారి తండ్రి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. మాజీ జెడ్పీటీసీ రమణారెడ్డి మాట్లాడుతూ వృత్తిరిత్యా విదేశాల్లో నివసిస్తూ,సొంత ఊరుపై మమకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయమని వారికి స్కూల్ యాజమాన్యం,పిల్లల తల్లిదండ్రుల తరపున,గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు వద్ద ఆటో డ్రైవర్స్, ప్రయాణికులకు సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో సోమవారం నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాలమార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. సైబర్ నేరాల బారీన పడి ఎవరైనా తమ అకౌంట్ నుంచి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాళ్ల ఖాతాల నుంచి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం శంకర్, కానిస్టేబుల్స్ కుమార్, ఓ.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాస్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లలిత సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు గుర్తించి, ఉపాధి కూలీలకు పని కల్పించాలని సూచించారు. అలాగే మండలంలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వేణు మాదవ్, ఎపిఓ దయామణి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## సిఈఐఆర్ ద్వారా ఫోన్లు రికవరీ

-ఎస్సై కాటారపు సందీప్ కుమార్

రామగిరి-ప్రభాతవార్త




రామగుండం పోలీస్ కమిషనరేట్,రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల లద్నాపూర్ గ్రామానికి చెందిన షేక్ జమీల్,నల్లూరి సతీష్ ల యొక్క ఫోన్ లు ఎక్కడో పోగొట్టుకున్నారని సిఈఐఆర్ ద్వారా ఫిర్యాదు చేశారు.రామగిరి పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్(సామ్సంగ్) ఫోన్ లను గుర్తించి తిరిగి వాటిని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రోజు రామగిరి ఎస్సై కాటారపు సందీప్ కుమార్ బాధితులకు ఫోన్‌లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ లను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని,ఇట్టి అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలి, అంతేగాని అటువంటి వస్తువులు తమ దగ్గర ఉంచు కోవడం నేరం అని ఈ సందర్భంగా తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న మండలవాసులు

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలానికి చెందిన పలువురు ఇటీవల వెలువరించిన గురుకుల ఉపాధ్యాయుల ఫలితాల్లో ఉద్యోగాలు సాధించినవారు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గు మనీషా టీజీటీ,పీజీటీ, జెఎల్,డీఎల్ నియామక పత్రాలను హైదారాబాద్ లోని ఎల్బీస్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకుంది. అదేవిధంగా సుద్దాల గ్రామానికి చెందిన ఈడుగురాళ్ల రేణుక టీజీటీ(ఇంగ్లీషు), ధర్మారం గ్రామానికి చెందిన ఆసరి స్వప్న, గొల్లపలి (వట్టిమల్ల) గ్రామానికి చెందిన దుండ్ర మౌనికలు నియామక పత్రాలను అందుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఉదోగ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఉద్యోగ నియామాక పత్రాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తితో భవిష్యత్తు కార్యచరణను సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం ద్వారా తెలపడం తమకు స్ఫూర్తినిచ్చిందన్నారు. నియామక పత్రాలు అందుకున్న వారిని పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచారకమిటీ కార్యనిర్వాహక సభ్యుడిగా రవితేజగౌడ్

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన బుర్ర రవితేజగౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యునిగా నియామించారు. స్టేట్ లీగల్ కన్వీనర్‌గా పార్టీకి సేవలందిస్తున్న రవితేజ గౌడ్‌ను మరింత పార్టీకి సేవలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవితేజగౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకం పెట్టుకోని పెద్దబాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికి రుణపడి ఉంటానని, పార్టీ మరింతా బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేలా పాటుపడుతామన్నారు. తన నియామానికి కృషి చేసిన మధుయాష్కికి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగ ఉత్తర్వులు అందుకున్న ఖమ్మంపల్లి నివాసి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల నిరోష అనే గృహిణి ఇటీవల జరిగిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి మూడు ప్రభు త్వ ఉద్యోగాలను సాధించిన విష యం విధితవే. ఇందుకు సంబంధించి వార్త దినపత్రికలో కథనం కూడా ప్రచూరించడం జరిగింది. అక్కల నిరోష మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కాగా, అందులో ప్రభుత్వ గురుకుల కళాశాల జూనియర్ లెక్చరర్, పిజిటి, టిజిటి పోస్టులున్నాయి. కాగా అక్కల నిరోష మాత్రం ప్రభుత్వ గురుకుల కళాశాల జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని ఎంపిక చేసుకున్నారు. ప్రభుత్వ గురుకుల కళాశాల జూనియర్ ఉద్యోగ ఉత్తర్వులను అందుకున్నారు.

# పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- ఆరు గ్యారంటీలను సకాలంలో అమలు చేస్తాం - ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేద ప్రజలు అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీట్‌బజార్‌లో సోమవారం బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.న్యాలం బాబు,వరద శ్రీనివాస్,వరద శ్రీకాంత్,నమిండ్ల చిరంజీవి,ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు,100 మంది వివిధ పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ఎందుకు ఓటు వేయాలని అన్నారు.దేశంలో క్రూడాయిల్ ధర తగ్గిన పెట్రోల్ రేట్ తగ్గివ్వకుండా సామాన్య పేద ప్రజల పై భారం వేస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అన్నారు.ప్రతి పేద వారి అకౌంట్లో వేస్తా అన్న 15 లక్షల రూపాయలు ఎంత మంది అకౌంట్‌లో వేశారని అన్నారు. అదాని, అంబానికి వేల కోట్ల రూపాయలు ఎన్‌పిఎ అకౌంట్ల ద్వారా మాఫీ చేశారు. సామాన్య ప్రజలకు రైతులకు ఒక్క రూపాయి కూడ రుణమాఫీ చేయలేదు అని తెలిపారు.రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలు పేద ప్రజలకు అందించడమే లక్ష్యంగా అమలు చేస్తోంది అని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొదట మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు ఆరోగ్య శ్రీ పథకం 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు,500 లకే సిలిండర్ పథకం,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్ పథకం,పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు.

# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంట సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కార్మిక, ధార్మిక క్షేత్రల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- సిఎం సభను విజయవంతం చేయాలి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక, ధార్మిక క్షేత్రన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 7న సిరిసిల్ల వేములవాడ పట్టణాలలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటనని ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని అన్నారు.మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, రోడ్లు మౌళిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పరిశ్రమల ఏర్పాట్లు మంత్రుల దృష్టికి తీసుక వెళ్లి స్థాపనకు కృషి చేస్తామని అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి పక్షలు చెప్పే అపోహాలు నమ్మవద్దని అన్నారు. జిల్లాలోని సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరం దిశగా పని చేస్తామని అన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్, మాజి డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,కటక్కం మృత్యుంజయం,సంగీతం శ్రీనివాస్,కాముని వనిత, గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు డబ్బాతో మాజీ సర్పంచ్ హాల్ చల్


**- అడ్డుకున్న పోలీసులు**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మండల సర్వసభ్య సమావేశానికి మన్నెంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేడి అంజయ్య పురుగుల మందు డబ్బాతో వచ్చి హాల్ చల్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు అభివృద్ధి చేస్తేనే కేంద్ర,రాష్ట్ర అవార్డులు తిమ్మాపూర్ మండలానికి వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.నేను ఆత్మహత్య చేసుకుంటా పర్మిషన్ ఇవ్వాలని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి పురుగు మందు డబ్బాతో కార్యాలయం లోపటికి వచ్చే ప్రయత్నం చేయగా ఘటన స్థలానికి ఎల్ యం డి పోలీసులు చేరుకొని అతనిని అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ సీ.ఐ స్వామి, ఎల్.యం.డి. ఎస్.ఐ. చేరాలు ఉన్నారు.

# డి 83 కింద చివరి ఆయ కట్టు వరకు సాగునీరు అందించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఎస్ఆర్ఎస్‌పి డి83 కాల్వ కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్ఆర్ఎస్‌పి కాలువలను సందర్శించి, సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా పెద్దపల్లి మండలం రంగాపూర్, కమాన్‌పూర్ మండలం గుండారం, రామగిరి మండలం బేగంపేట గ్రామాల్లో ఉన్న డి 83 కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీరు వృథా కాకుండా సమర్థవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రెండు తడులలో సైతం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, రైతుల పొలాలు ఎక్కడా కూడా ఎండి పోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, నీటి పారుదల శాఖ ఈఈలు మంథని బాల రామయ్య, పెద్దపల్లి శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# శివగట్టు శ్రీ మల్లిఖార్జున స్వామి ఉత్సవాలు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ శివగట్టు మల్లిఖార్జున స్వామి మహాశివరాత్రి ఉత్సవాల జాతర పోస్టర్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ శివగట్టు మల్లిఖార్జున స్వామి ఉత్సవాలు మార్చి 8,9 తేదిలలో మహా శివరాత్రి సందర్భంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తారని ఇందులో భాగంగా సోమవారం జాతర పోస్టర్ ను ఆవిష్కరించామని, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి మహాశివరాత్రి జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గోపరపల్లి ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ కొప్పుల రవి, కొప్పుల నాగార్జున, మేకల తిరుమలేష్, సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, నీర్ల శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి జాతరకు 400 ప్రత్యేక బస్సులు

**- బస్టాండ్ నుంచి గుడి వరకు 14 ఉచిత మినీ బస్సులు**
**- సురక్షితమైన ప్రయాణం కొరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలి**
**- ఆర్టీసీ జోనల్ ఈడి శ్రీధర్**

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవాల కోసం వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు ఇతర ప్రాంతాల నుంచి వేములవాడకు 400 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని జోనల్ ఈడి శ్రీధర్ తెలిపారు. వేములవాడ బస్టాండ్ ఆవరణలోని మేనేజర్ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 7 నుంచి 9 వరకు వరంగల్, నర్సంపేట, హైదరాబాద్, కోరుట్ల, మెట్పల్లి, ఆర్మూర్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కొండగట్టు ప్రాంతాలకు 400 బస్సులను నడుపుతున్నామని తెలిపారు. జాతర సమయంలో ఆలయ సమీపంలో తాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయ పార్కింగ్ వరకు ప్రతి రోజూ 24గంటలు 14 మినీ బస్సులు నడుస్తాయని పేర్కొన్నారు. భక్తులకు సురక్షిత ప్రయాణాన్ని అందించేందుకు టిఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. భక్తులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి, సుఖ వంతమైన ప్రయాణాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఆర్ఎంఓ భూపతి రెడ్డి, ఆర్ఎంఎం సత్యనారాయణ, సిరిసిల్ల, ఆర్మూర్ డిపో మేనేజర్లు, వేములవాడ డిపో మేనేజర్లు మురళీకృష్ణ ఉన్నారు.



# విద్యార్థులు వైద్య విధానాలా పట్ల అవగాహన పెంచుకోవాలి

**- డాక్టర్ బి.ఎన్.రావు**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సోమవారం బిఎన్‌రావు హెల్త్ ఫౌండేషన్ వారు విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వచ్చిన ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఎన్.రావు మాట్లాడుతూ.. విద్యార్థులు వైద్య విధానాలా పట్ల అవగాహన పెంచుకోవాలని, అలాగే యువత ముఖ్యంగా సమాజంలో నివసించే వ్యక్తుల ఆరోగ్యం పట్ల బాధ్యతతో ఉండాలని, మెరుగైన వైద్య సదుపాయల కల్పన, వాటి ఉపయోగాల గురించి ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని, సాటి వారికి అవసరమైన వైద్య సదుపాయల గురించి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హరికాంత్, డాక్టర్ ఎం.మనోజ్‌కుమార్, బి.నరేష్, డాక్టర్ బి.పరశురాములు, డాక్టర్ టి.కృష్ణకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

**- పట్టణంలో గృహజ్యోతి కార్యక్రమం ప్రారంభం**





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సెస్ కార్యాలయంలో గృహజ్యోతి పథకం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పేద ప్రజల కళ్లలో అనందం చూడడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో 6 గ్యారంటిల హామిలలో 4 గ్యారంటిలను అమలు చేయడం జరిగిందని అన్నారు.పేదల సంక్షేమం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకార్యం, అరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం జరిగిందన్నారు.గ్యాస్ సిలిండర్ 500లకే, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్టిసిలో జీరో బిల్లు, సెస్ కరెంటు 200 యూనిట్ల వినియోగదారులకు జీరో బిల్లును అందించడం జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తొలి సంతకం ఉచిత కరెంటు పైన చేయడం జరిగిందని గుర్తు చేశారు. రైతులకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎల్ల వెళలా కృషి చేస్తుందన్నారు.సెస్ సంస్థను కాపాడుకునే బాధ్యత అందరిపైన ఉందని పేర్కొన్నారు.సంస్థను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సెస్ పాలకవర్గానికి సూచించారు. సెస్ సంస్థ ఎంతో చరిత్ర కలిగిన సంస్థ అని అన్నారు. ఈఆర్‌సి సిపార్స్‌ని విరమించుకొనేలా సంస్థను లాభాల బాటలో తీసుకరావాలని అన్నారు.ఈ నెల 7 సిఎం పర్యాటనలో జిల్లా అభివృద్ధి,పలు సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసు వస్తానాన్ని అన్నారు.రాజకీయలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ చైర్మన్ చిక్కల రామారావు,వైస్ చైర్మన్ తిరుపతి,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సిరిసిల్ల డైరెక్టర్లు రమాదేవి, లక్ష్మినారయణ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి,మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, గడ్డం నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ అరుణ,యెల్ల లక్ష్మినారయణ, వైద్య శివప్రసాద్,వేలుమ స్వరుపా, కాముని వనిత, అకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనారణ్యంలోకి వచ్చిన చుక్కల దుప్పి

**- దహార్తి కోసం వచ్చి వ్యవసాయ బావిలో పడ్డ దుపి**

**- సురక్షితంగా బయటకు తీసిన ఫారెస్ట్ అధికారులు**

**- మరిమడ్లలో ఘటన**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** అటవీ ప్రాంతం నుంచి దహార్తి తీర్చుకునేందుకు జనారణ్యంలోకి వచ్చిన చుక్కల దుప్పి, ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడింది. స్థానికుల సహయంతో ఫారెస్ట్ అధికారులు సురక్షితంగా బయటకు తీసిన ఘటన కోనరావుపేట మండలం మరిమడ్లలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఆకుల రాజేశం అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో అటవీ ప్రాంతం నుంచి వచ్చిన చుక్కల దుప్పి బావిలో పడింది. దీంతో అటుగా వెళ్లిన ఓ వ్యక్తి గమనించి,గ్రామస్తులకు సమాచారం అందించాడు.



దీంతో ఎఫ్ఎస్‌వో ఆయూబ్‌ఖాన్ అక్కడి చేరుకుని బావిలో పడిన దుప్పిని చూసి సురక్షితంగా బయటకు తీసేందుకు చర్యలు చేపట్టారు. స్థానికులు సహకారంతో దుప్పికి తాళ్లు కట్టి బయటకు తీశారు. ఈ తర్వాత చుక్కల దుప్పిని అటవీ ప్రాంతంలో వదిలివేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు చుక్కల దుప్పిని చూసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఇక్కడ బీట్ ఆఫీసర్ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# శివరాత్రి జాతరకు రండి

**- అమాత్యులకు ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ ఈవో**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి సన్నిధానంలో ఈ నెల 7 నుంచి ప్రారంభమవుతున్న మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ఆహ్వానించారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రుల కార్యాలయాల్లో ఈవో మర్యాదపూర్వకంగా కలుసుకొని, ఆహ్వాన పత్రికను వేర్వేరుగా ఆహ్వానించారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌ను ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నాగుల మహేష్, ఎడ్ల శివ ఉన్నారు.



## కరీంనగర్ వార్త

# అర్హులైన నిరుపేదలకు అండగా గృహజ్యోతి

**- ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గృహజ్యోతి పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.సోమవారం రోజున జగిత్యాల పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను దశల వారీగా ప్రారంభించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు మంజూరు చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచడం జరిగిందని వివరించారు.200 యూనిట్ల లోపు వినియోగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఆ డబ్బును ప్రభుత్వమే చెల్లించడం జరుగుతుందని తెలిపారు.రానున్న కాలంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.బుడగ జంగాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు ఎదో ఒక సంక్షేమ పథకం అందించడం జరుగుతుందని అన్నారు.గత సంవత్సరంలో పోలిస్తే ఈ సంవత్సరం గత రెండు మాసాల నుండి విద్యుత్ ఎక్కువగా వినియోగం జరుగుతున్నదని తెలిపారు.వ్యవసాయ రంగానికి అంతరాయం కలుగకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.200 యూనిట్లకే ఉచిత విద్యుత్,500 లకే సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం కింద ధరఖాస్తు చేసుకొని వారు జిల్లావ్యాప్తంగా మండల పరిషత్,మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 36 సేవా కేంద్రాల్లో తెల్ల రేషన్‌కార్డులోని వారికి త్వరలో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల లబ్ధిచేకూరుతుందని వారు ఆయా కేంద్రాలకు వెళ్లి డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించారు.ఉచితంగా వచ్చే విద్యుత్,గ్యాస్ సిలిండర్లును పొదుపుగా వాడుకోవాలని కలెక్టర్ అన్నారు.గృహజ్యోతి కార్యక్రమం కింద అర్హులైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని,ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు మరో లక్ష రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, విద్యుత్ శాఖ, ఎస్ఈ,క ాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సంఘాల పనితీరు మరింత మెరుగు పర్చుకోవాలి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మహిళా పొదుపు సంఘాల పనితీరు మరింత మెరుగు పరుచుకోవడం ద్వారా లక్ష్యాలను సాధించవచ్చని సోమవారం నిర్వహించిన మహాసభలో వక్తలు అభిప్రాయపడ్డారు. హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ స్వశక్తి సంఘాల, సమాఖ్యల ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, మెప్మా డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మానసలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు మరింత మెరుగుపరచుకోవడం వల్ల స్వశక్తి సంఘాలకు మరింత ప్రయోజనం కలుగుతుందని వారు అన్నారు. మహిళా సమాఖ్య సంఘాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని, ఎవరో వస్తారు.. ఏమో చేస్తారని ఎదురు చూడకుండా మన కాళ్ళ మీద మనం నిలబడాలని వారు అన్నారు. మహిళలు కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుని మనం తయారు చేసిన వస్తువులను మనమే కొనుగోలు చేసుకునే విధంగా చూడాలని సూచించారు. వేసవికాలంలో నీళ్ళు చాలా ముఖ్యమని, నీళ్ళు లేనిదే మన మనుగడ కొనసాగదని, నీళ్ళను పొదుపుగా వాడుకోవాలని చివరి ఇండ్ల వరకు నీళ్ళు చేరేలా చూడాలని కోరారు. మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు శిక్షణ తీసుకుని కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుని ఉపాధితో పాటు జీవన ప్రమాణాలు పెంచుకోవాలని చైర్మన్ రాధిక, డిఎంసి శ్రీవాణిలు అన్నారు. అనంతరం ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజా రామ్మోహన్‌రాయ్, మహాసభ అధ్యక్షురాలు కళ్యాణి, ఉపాధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి సరస్వతి, సిఎల్ఆర్పిలు రమాదేవి, స్వరూప, టిఎల్ఎఫ్ ఆర్పి అనూషలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నర్సయ్య ఎంపిక

సర్వత్ర హర్షం...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో సోమవారం జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికలలో పట్టణానికి చెందిన కెఆర్‌వి నర్సయ్య అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పబ్బతి రాజగోపాల్, కన్వీనర్ ముక్క వెంకన్నలు వెల్లడించారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలలో కెఆర్‌వి నర్సయ్య.. తన సమీప అభ్యర్థి గరైపెల్లి వెంకటేశ్వర్లుపై 21ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. జమ్మికుంట ఆర్యవైశ్య సంఘంలో మొత్తం 1626 ఓట్లు ఉండగా, 662 ఓట్లు పోలైయ్యాయి. ఇందులో అధ్యక్షునిగా ఎన్నికైన కెఆర్‌వి నర్సయ్యకు 337 ఓట్లు రాగా, గరైపల్లి వెంకటేశ్వర్లు 316 ఓట్లు వచ్చాయని, మూడోస్థానంలో కొండ్ల పాపయ్యకు 7ఓట్లు వచ్చాయని, రెండు ఓట్లు చెల్లకుండా పోయాయని రాజగోపాల్, వెంకన్నలు తెలిపారు. గత 15రోజులుగా ఆర్యవైశ్య సంఘం ఎన్నికల హడావిడి కోలాహలం మొదలుకాగా, ఏకగ్రీవంగా కావల్సిన ఎన్నికలలో ఆర్యవైశ్య కులస్తులు కాకుండా, ఈ కుల సంఘ ఎన్నికలలో ఇతర కులస్తులు జోక్యం చేసుకోవడంతో ఎన్నికలు తలకిందులుగా మారాయి. నువ్వా.. నేనా..? అనే రీతిలో ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ సంఘం ఎన్నికలలో జోక్యం చేసుకుని చిచ్చు పెట్టిన వ్యక్తులు పారాజయం పాలైపోయారు. అధ్యక్షునిగా కెఆర్‌వి నర్సయ్య ఎన్నికల పట్ల కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చందా రాజు, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్, ఆర్యవైశ్య సంఘం జమ్మికుంట పట్టణ అధ్యక్షులు అయిత మహేష్‌లు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో యాంసాని సుధాకర్, యాద సతీష్‌కుమార్, శీలం జయం, అయిత మురళితో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు కులసంఘాల ఎన్నికలలో ఇతర కులస్తులు తలదూర్చరాదని చాటిచెప్పిన ప్రజాస్వామ్య ఎన్నికలని ఆర్యవైశ్య సంఘం నేతలు వాపోయారు.



# సాగునీరుని వెంటనే విడుదల చేయాలి



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం శంభునిపల్లి, కానిపర్తి, గూడూరు, అంబాల, నేరెళ్ళ, లక్ష్మీపురం, మాదన్నపేట, శనిగరం, గోపాల్ పూర్, బత్తివానిపల్లి గ్రామాల గుండా వెళ్ళే సాగు నీటి ద్వారా సుమారు 10వేల ఎకరాల వరి, ఇతర పంటలు రైతులు సాగు చేస్తున్నారు. ప్రతి రబీ (యాసంగి) సీజన్ లో మాజీ మంత్రి ఈటల రాజేందర్ చొరవతో ఎస్ఆర్ఎస్పి కెనాల్ డిబిఎం, 22ఏ, 22బి, 23 ద్వారా నీటిని విడుదల చేసేవారు. ఈ సీజన్ లో నీటిని మొదటి దఫా విడుదల చేయడంతో రైతుల ఒదరూ ఆశతో వరి, ఇతర పంటలు సాగు చేశారు. పంట సాగుకు కూలీలు యంత్రాలు, ఎరువులు, ఇతర చీడ పీడల నుండి పంటలను కాపాడుకోవడానికి ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంటలను కాపాడి (పొట్ట దశ) చివరి దశకు వస్తున్న తరుణంలో ఎస్ఆర్ఎస్పి కెనాల్ నుండి సాగు నీరు రాకపోవడం వల్ల రైతుల తీవ్ర నష్టపోతున్నారు. రైతులను ఆదుకుంటామని దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, బండి కోటేశ్వర్ కిసాన్మోహన్ మండల అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, మోర్చా ప్రధాన కార్యదర్శి పెండ్యాల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ అర్వపల్లి సామ్రాజ్యం, సింగిల్ విండో డైరెక్టర్ భవాని రాజేశ్వర్ రావు, రైతులు పెండ్యాల సమ్మిరెడ్డి, సారంగపాణి, ఎండ్రాల మల్లయ్య, కట్కూరి తిరుపతి రెడ్డి, గొంది ఆదిరెడ్డి, మికిడే మల్లయ్య, గువ్వాడి సత్యారావు, బాబురావు, వర్థ శ్రీనివాస్ రెడ్డి, గడ్డే రాజు, మొడెం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గ్రామస్థుడు

వీణవంక, ప్రభాత వార్త:

తోబుట్టువులు ఎవరికి వారే సైతం ఆప్యాయత చూపెట్టని ఈరోజుల్లో మానవత్వం బ్రతికే ఉందని నిరూపించుకున్నాడు. హిమ్మత్ నగర్ గ్రామ యువకుడు దుకిరె రాజు(35) రెండు నెలల క్రితం అకాల మరణం చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజుకు భార్య, కూతురు, కుమారుడు కలరు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి మృతుడు రాజు కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలనే ఆలోచన అదే గ్రామానికి చెందిన యువకుడు కర్ణకంటి భాస్కర్ రెడ్డికి వచ్చింది. భాస్కర్ రెడ్డి హెల్పింగ్ హాండ్స్ పేరుతో ఒక వాట్స్ ఆప్ గ్రూపు ఏర్పాటు చేసి తనకు తెలిసిన వారందరికి సమాచారం చేరవేశాడు. హిమ్మత్‌నగర్ వాసులు కాకుండా మండలంలోని ఇతర గ్రామాల ప్రజలు విరాళాలు పంపించడం ప్రారంభించారు. మండల ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, రైతులు, హమాలీలు, ఆటో డ్రైవర్ సంక్షేమ సంఘాల సభ్యులతో పాటు అనేక మంది పంపించిన విరాళాలు రెండు లక్షలు కావడంతో మృతుని కుమార్తె అర్చన పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్‌ను భాస్కర్ రెడ్డితో పాటు గ్రామస్తులు అందజేశారు. మృతుని కుటుంబానికి సహాయం చేయాలనే ఆలోచనతో అందరిని కలుపుకుని ముందుకు వెళ్ళిన భాస్కర్ రెడ్డిని పలువురు అభినందించారు.

# హుజూరాబాద్ వార్త



## కమలాపూర్ ఎస్ఐ గా వీరభద్ర రావు బాధ్యతలు స్వీకరణ



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా వీరభద్ర రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహించిన వీరభద్ర రావు బదిలీలో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్‌కు రాగా ఎస్ఐగా సిఐ సంజీవ్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండ లంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తామని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం సిఐ సంజీవ్, పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## కమలాపూర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటి ఎన్నిక



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రెస్‌క్లబ్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటిలో అధ్యక్షులుగా గాజుల సతీష్ ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొనిశెట్టి మునీందర్, ఉపాధ్యక్షులుగా కె. శ్రీనివాస్, ఓ. డేవిడ్, సహాయ కార్యదర్శి రమేష్, కోశాధికారి రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా సతీష్, దేవేందర్, రఘు, బిక్షపతి, శ్రీనివాస్, ఏడుకొండలు, తిరుపతి, సంపత్, శ్రీనివాస్, శివాజీ, రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గాజుల సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకుగాను వారు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరం సమిష్టిగా కలిసి పనిచేసి కమలాపూర్ మండల ప్రెస్‌క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, తమ వంతు కృషి చేస్తానని సతీష్ తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందుకున్న మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలోని శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కి ఆలయ కమిటి సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రజాపాలన

**- మున్సిపల్‌లో నిరంతరం దరఖాస్తుల స్వీకరణ**

**- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

సుల్తానాబాద్ , ప్రభాతవార్త.

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అర్హులకు అందించేందుకు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌ను ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజు లక్ష్మి రాజమల్లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌ను ప్రారంభించిన అనంతరంమాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు పరిచేందుకు విడతలవారీగా పథకాలను ప్రజలకు అందిస్తున్నారని, అందులో భాగంగా గృహ జ్యోతి 500 రూపాయలకు సిలిండర్ కార్యక్రమాల దరఖాస్తులను నిరంతరం స్వీకరిస్తామని గతంలో ప్రజాపాలనలో అందించిన దరఖాస్తులలో తప్పు ఒప్పులు ఏవైనా ఉంటే వాటిని సరి చేసే అవకాశం ఉంటుందని, తిరిగి ప్రజలు దరఖాస్తులు అందించవచ్చునని అన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్ల వేణు మాధవ్, కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, చింతల సునీత రాజు, రెవెల్లి తిరుపతి, రాజయ్య, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు

**- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**- ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో జడ్పి సర్వసభ్య సమావేశం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించే కార్యక్రమాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం ఎన్టీపీసీ మిలినియం హాల్‌లో నిర్వహించిన జడ్పి సర్వసభ్య సమావేశంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. జడ్పి సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ, వ్యవసాయ, జిల్లా సంక్షేమ, సాగునీటి, మైనింగ్, పశు సంవర్ధక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు.




ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హుడు సైతం ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా ఉండవద్దని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఆర్ఎస్పి డి 83, డి86 కాలువల కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, రైతుల పొలాలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఓదెల జడ్పిటిసి గంట రాములు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. జిల్లాలో నూతనంగా మినీ అంగన్‌వాడీ కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కింద చేపట్టే పనులు చట్టప్రకారం జరగాలని, గ్రామ సభ నిర్వహించి పనులు గుత్తేదారులకు అప్పగించా లని పేర్కొన్నారు. ఈ జడ్పిట సర్వసభ్య సమావేశంలో జడ్పి సిఇఓ కె.నరేందర్, జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌లకు శిక్షణ తరగతులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఎంవిటిసిలో ఆర్జీ 1, 2, 3, ఎఎల్‌పి, భూపాలపల్లి ఏరియాలకు చెందిన 22 మంది కొత్తగా ఎన్నికైన జూనియర్ అసిస్టెంట్ (ఎక్స్‌టర్నల్) అభ్యర్థులకు సోమవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. అఫిషియేటింగ్ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ తరగతులను ప్రారంభించారు. సింగరేణిలో ఉన్న పర్సనల్, ఫైనాన్స్, ఎస్‌ఎపి మొదలైన అన్ని విభాగాలపైన 5 రోజుల పాటు సంబం ధిత ఫ్యాకల్టీల ద్వారా శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా అన్ని విభాగాలపైన అవగాహన పెంచుకొని సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఐఇ మురళీకృష్ణ, అఫిషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఎంవిటిసి మెనేజర్ రంగారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఎక్స్‌టర్నల్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఐపిఎస్ విద్యార్థికి బంగారు పతకం

సుల్తానాబాద్ , ప్రభాతవార్త.



మున్సిపల్ పరిధిలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించాడు. ఈ నెల 3న ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రిలో 7వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట, కుమ్మిత్ విభాగంలో బంగారు పతకాలు సాధించాడు. ఐపిఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వీయ రక్షణకు, ఆత్మ రక్షణకు కరాటే అవసరమని అన్నారు.

## మార్చి 6న జాబ్ మేళా నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 6న బుధవారం ఉదయం 11గంటలకు పెద్దపల్లి బస్టాండ్ దగ్గర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులకు హైదరాబాద్‌లోని అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనే ఫార్మాసిస్ట్, ఫార్మసీ ట్రైనీ, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్, ట్రైనీ అసోసియేట్, ప్రొడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాల కోసం డి ఫార్మసీ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, డిగ్రీ, బిబిఎం, ఇంటర్, పదవ తరగతి అర్హతలు గల వారు సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో, పూర్తి సమాచారంతో జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపిక కాబడిన వారికి నెలకు వేతనం ఉద్యోగ స్థాయిని బట్టి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 8985336947, 9502642441, 9885824326 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## బిఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎంపీ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించడం పట్ల రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రి ఈశ్వర్‌ను ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన మాజీ సిఎం, బిఆర్‌ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పిటి.స్వామి, కార్పొరేటర్ పెంట రాజేష్, నూతి తిరుపతి, మెతుకు దేవ రాజు, పిల్లి రమేష్, అచ్చ వేణు, చల్లగురుగుల మొగిలి, తోకల రమేష్, దాసరి ఎల్లయ్య, ఇంజపురి నవీన్, దాసరి ఎల్లయ్య, నూనె శరత్ కుమార్, యాసర్ల తిమోతి, సట్టు శ్రీనివాస్, చింటూ, కాగితం శ్రీనివాస్, బొల్లం రాయలింగు, పాలమడుగుల కనకరాజు, గుర్రం పద్మ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు

**- గోదావరిఖని ఎసిపి మడత రమేష్**



పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని , ప్రభాతవార్త.

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి చేతన పర్యవేక్షణలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, వన్‌టౌన్ సిఐ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో వన్‌టౌన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. వారి జీవన విధానంతోపాటు ప్రస్తుత వారి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలని అన్నారు. శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు కూడా వెనుకాడమని అన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్త కలిగిన వారిని బైండోవర్ చేయడం వలన వారిపై పోలీసు నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు, ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరంకు పాల్పడినట్లయితే జరిమానాతోపాటు జైలు శిక్షణ కూడా పడటం జరుగుతుందని, లేదా 2లక్షల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, సిఐ 2 రవీందర్, ఎస్ఐలు సమ్మయ్య, సుగుణాకర్, క్రైమ్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యూకేషన్ అండ్ స్కిల్స్ (సిఐడిఇఎస్) ఆధ్వర్యంలో లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవి), హెవీ మోటార్ వెహికిల్ (హెచ్ఎంవి)లో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ట్రైడ్స్ ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఈ నెల 16 నుంచి ప్రారంభమవుతుందని, ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినా పర్వాలేదని వివరించారు. అభ్యర్థి ఎత్తు 160 సెంటిమీటర్లపైన ఉండి, దేశంలో ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎల్‌హెచ్‌ఎం లైసెన్స్ ఏడాది పూర్తయిన వారికి హెచ్ఎంవి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 10వ తరగతి సర్టిఫికేట్, ఆధార్, రేషన్ కార్డు, కులం, ఆదాయం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు, 6 ఫోటోలు తీసుకొని రావాలని సూచించారు. వివరాలకు 8985431720 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశంను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చొప్పదండి వార్త

# మహిళలకు అడ్వాన్సుడ్ ఫ్యాషన్ డిజైనింగ్ ట్రైనింగ్

**చొప్పదండి ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో నాబార్డ్ సహకారంతో స్పందన సేవ సొసైటీ ఆధ్వర్యంలో జూలపల్లి, వెంకట్రావుపల్లి మహిళలకు అడ్వాన్స్డ్ ఫ్యాషన్ డిజైనింగ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నాబార్డ్ ఏజీఎం జయప్రకాష్ ప్రారంభించడం జరిగింది. ఈ ట్రైనింగ్ ఉద్దేశము గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా ఎదగాలని వారికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇచ్చే ఉద్దేశంతో ఇప్పుడున్న అభివృద్ధి బాటలో ఉండాలని వారు ఇలాంటి ట్రైనింగ్లను నాబార్డు ప్రోత్సహిస్తుందన్నారు. జూలపల్లి మండలంలో ఉన్న మహిళలు మొదటిగా సంఘ సభ్యులు ఉండాలని, అదేవిధంగా టైలరింగ్ పైన కొంత అవగాహన ఉండాలని వారందరూ కూడా నేర్చుకోవడానికి అర్హులని చెప్పడం జరిగింది. స్పందన సేవా సొసైటి సీఈవో శోభారాణి మాట్లాడుతూ మా సేవా సంస్థ గత 15 సంవత్సరాలుగా మహిళల కోసం పనిచేస్తుందన్నారు. ఈదృష్టంగా భావిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమం 20 రోజులు శిక్షణ తరగతులు ఉంటాయని, మహిళలకు ఉచిత భోజన సవతి, ట్రైనింగ్ అనంతరం 750 రూపాయలు స్టైపాండ్, అందజేయబడుతుందని ట్రైనింగ్ సమయంలో వారికి ట్రైనింగ్ మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, బ్యాంకు



మేనేజర్ టిజిబి నర్సింగరావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేష్, విక్టరీ గార్మెంట్ మానేజర్ వరలక్ష్మి, మహిళా సంఘం, సిసి లు జ్యోతి, గ్రామ సమన్వయకర్తలు, స్పందన కోఆర్డినేటర్ వాణి, టీచర్లు స్వాతి, సత్య, వివోఏలు 90 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



రాబోయే వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకో వాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అధికారులను ఆదేశించారు. మండలంలోని ఎంపీడ్వీరలోనే కార్యాలయంలో సోమవారం మండల అద్యక్షురాలు కేతిరెడ్డి వనితా దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మార్పు కోరుకొని తెచ్చుకున్న కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి జరుగాలని ఆకాంక్షించారు. ప్రజాప్రభుత్వంలో అబివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అది సాద్యంఅన్నారు. పలు సమస్యలపై సమీక్ష చేశారు. ప్రజలు మార్పు కోరుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని అన్నారు. అధికారులు అలసత్వం వీడి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తా అన్నారు. గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా గ్రామాల్లో సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వాటిని వెంటనె అదికారులు పరిష్కరించాలని సూచించారు. త్వరలోనేమండలంలోని అన్ని గ్రామాలను సందర్శించి సాగునీటి కాలువలను పరిశీలిస్తామని అన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలా ఏ ఒక్కరూ వ్యవహారించ వద్దని ఎమ్మెల్యేఅన్నారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో ఎంపీడిఓ, విజయ్ కుమార్, తహాసీల్దార్ కనకయ్య, మండల స్థాయి అధికారులు. ఆయా గ్రామాల ఎంపీటీసీలు అదికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ మంజూరు చేయించాలని కోరుతూ తహసీల్దార్ బషీరుద్దీన్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్ మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ తో మాట్లాడడం జరిగింది. తహసీల్దార్ బసిరుద్దీన్ జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లి, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు దృష్టికి తీసుకువెళ్లి జూలపల్లి మండల ప్రజలకు పెద్దపల్లి, చొప్పదండి ఆధార్ సెంటర్‌లకు పోయి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సాంక్షన్ అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ గరికి రెడ్డి దేవేందర్‌రెడ్డి, కొట్టే సంజీవ్, అనగాని సాయిగౌడ్, నెరివట్ల శ్రీకాంత్, పోరండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వీట్ల పంపిణి



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రెవెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ విద్యాకమిటి చైర్మెన్ ఇరుగురాల్ల అంజయ్య జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లను పంపిణి చేసి మద్యాహ్నం వేళ బోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరిపురం ఆనందం మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు చెపట్టడం హర్షనియమని అన్నారు. జన్మదినం రోజున మొక్కలు నాటి పర్యావరాణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అద్యక్షులు ముల్కాల కుమార్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, అరుణశ్రీ, లలిత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు



**రామడుగు ప్రభాతవార్త:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో కొత్తపల్లిలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ హై స్కూల్ గ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్స్ బాయ్స్ సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో కరీంనగర్, గోపాల్‌రావుపేట, రామడుగు, కోరుట్ల, మల్యాల, జమ్మికుంట, ఎస్ఆర్ఆర్ కాలేజ్, గంగాధర, ముస్తాబాద్, హుస్నాబాద్, గుల్లకొట నుండి సుమారు 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 8 నుండి 10 వరకు వరంగల్ జిల్లా పైడిపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొంటారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అద్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హై స్కూల్స్ చైర్మెన్ సుజిత్‌రావు, డైరెక్ట్ శిరిష స్కూల్స్ ప్రిన్సిపాల్ శైలజ, సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్, హ్యాండ్‌బాల్ కోచ్ మూల వెంకటేష్, పెద్దపల్లి సురేందర్, సిరిసిల్ల కృష్ణహరి, పిఇటి శ్రీద్, విజయ్, సూర్య, అమర్‌సాయి, శివాజి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన తిప్పారపు మల్లయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరగా హాస్పిటల్ ఖర్చులకోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కోరగా వెంటనే స్పందించి ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని సోమవారం ఆయన స్వగృహంలో 1,25,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు వారి బంధువులకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు

– సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి సర్కిల్ పరిదిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చొప్పదండి సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఫెమిలైజేషన్ ఎక్సైజ్‌లో భాగంగా వచ్చిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజా స్వామ్య బద్దంగా శాంతియూతంగా పార్లమెంట్ ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్రచారి పాల్గొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు కేంద్రబలగలకు శాలువా కప్పి సన్మానం చేశారు.



## అనుమతులు రద్దు చేయాలి

**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్దంగా ఏర్పాటు చేసిన కుశల్య రెడిమిక్స్ సంస్థ అనుమతులు రద్దు చేయాలని ఇదే గ్రామానికి చెందిన మామిడి రాజశేఖర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రెడిమిక్స్ మూలంగా శబ్ద వాయు కాలుష్యంతో పలు ప్రజలు అనారోగ్యంతో పాటు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వెంటనే ఆ సంస్థ అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మసీదుల వద్ద సౌకర్యాలను కల్పించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్‌ను కోరిన పట్టణ ముస్లిం కమిటీ



వేములవాడ, ప్రభాతవార్త.

ఈ నెల 12 నుంచి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద తగు సౌకర్యాలు కల్పించాలని పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద చలువ పందిళ్లు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రంజాన్ మాసంలో 24గంటల నీటి సరఫరా చేయాలని, కోతలు లేకుండా విద్యుత్, ముస్లిం శ్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన చైర్ పర్సన్, కమిషనర్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని పట్టణ ముస్లిం కమిటీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడుమహ్మద్ అక్రం,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బాబున్, ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ వలి, మాజీ అధ్యక్షులు అంజద్ పాషా, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, సర్వర్ పాషా, అబ్దుల్ రజాక్, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రఫీక్, ముస్లిం నాయకులు షేక్ యూసుఫ్, రహీం, కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం



చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండపై ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించగా, చందుర్తి మండల కేంద్రంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఆడ పడుచు తొలి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అయినటువంటి చాకలి చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు నర్సయ్య, లింగంపల్లి రాములు, సతీష్, గంగాధర్, దేవయ్య, వెంకట్, తిరుపతి, లింగంపల్లి రాములు, లచ్చయ్య, నర్సయ్య, మల్లయ్య, లక్ష్మి రాజం,రాజయ్య, సుద్దాల రామచంద్రం, ప్రమోద్, దేవయ్య పాల్గొన్నారు.

# జాంబవ చక్రవర్తి చరిత్ర బావి తరాలకు అందిద్దాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జాంబవ చక్రవర్తి చరిత్ర బావి తరాలకు అందిద్దామని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ రామగుండం బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి సది తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాంబవ చక్రవర్తి విగ్రహ స్థలాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సది మాట్లాడుతూ పూర్వం దక్కలి వారు మాదిగ జాతి చరిత్రను తెలియజేస్తూ మాదిగల వద్ద అర్థించే వారని అన్నారు. జంబూ ద్వీపాన్ని జాంబవ చక్రవర్తి పరిపాలించాని, అలాంటి మహనీయుని విగ్రహాన్ని మాదిగ శక్తి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించాలనుకోవడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు. జాంబవ చక్రవర్తి చరిత్రను మాదిగలకు తెలియజేయాలని కృషి చేస్తున్న మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవిలను అభినందించారు. ఆయన వెంట మాదిగ శక్తి జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి, అందుగులపల్లి



ముదిరాజ్ సంఘం నాయకులు దామ సది, గౌడ సంఘం అధ్యక్షులు ఆరే కుమార్ గౌడ్, దామ నవీన్ ముదిరాజ్, మాదిగ శక్తి నాయకులు కల్లెపల్లి కిషోర్, కుమ్మరి శ్రీశైలం, చిన్న సదయ్య, కుమ్మరి సందీప్, మోదంపల్లి చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో చర్చి నిర్మాణం కోసం ముదురుతున్న వివాదం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణం కోసం గత కొద్ది రోజుల నుంచి వివాదం కొనసాగుతుంది. తిమ్మాపూర్ గ్రామంలోచర్చి నిర్మాణం కోసం కొంత మంది బయటి వ్యక్తులు అనుమతి కోరగా, గ్రామస్తులు అడ్డుకున్నారు. తర్వాత అదే స్థలంలో ఇంటి నిర్మాణం పేరిట చర్చి కోసం అనుమతి కోరగా, గ్రామస్తులు అనుమతి ఇవ్వలేదని గ్రామ సభలో తీర్మాణం చేసి పలు మార్లు ఎంపిడిఓ, తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అయినా బయట వ్యక్తులు చర్చి నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తూ, ఊరు యువకులకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో చర్చి నిర్మాణానికి అనుమతి ఇవ్వ వద్దని సోమవారం గ్రామస్తులు ఎంపిడిఓను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామంలో క్రిస్టియన్లు ఎవరూ లేరని, చర్చికి అనుమతి ఇవ్వవద్దని, అనుమతి ఇస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిడి మల్లయ్య, కపిల్ల స్వామి, ఎడ్ల మల్లయ్య, దేవయ్య, ఎడ్ల కుషాలు, లక్ష్మిపతి, నల్లపు దివాకర్, పిట్టల చంద్రయ్య, రాజయ్య, వెంకటి, బుర్ర రాజు, జీవన్, శ్రీను, గాలిపల్లి శ్రీకాంత్, తిరుపతి, అజయ్, రాజు తదితరులున్నారు.

# డీ83 క్రింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలి



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


రామగిరి-ప్రభాతవార్త

జిల్లాలో ఎస్సారెస్పీ డీ83 కాల్వక్రింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు.సామవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముందుగా పెద్దపల్లి మండలం రంగాపూర్, కమాన్‌పూర్ మండలం గుండారం, రామగిరి మండలం బేగంపేట గ్రామాల్లో ఉన్న డీ 83 కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీరు వృధా కాకుండా సమర్థవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని,గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని కలెక్టర్ సూచించారు.డీ 83 కాల్వక్రింద 5వ తడి సాగునీటి విడుదలలో చివరి ఆయకట్టు ప్రాంతాలైనా మంథనికి సాగునీరు అందకపోవడంతో రాష్ట్ర ఐటీ.పరిశ్రమల శాఖ మంత్రి చొరవచే మరింత నీరు విడుదల చేయడం జరిగిందని,ప్రస్తుతం సాగునీరు మంథని ప్రాంతానికి చేరిందని,రానున్న 18 గంటల పాటు వ్యవసాయ,నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ చివరి ఆయకట్టు వరకు పొలాలకు నీరు అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.రాబోయే రెండు తడులలో సైతం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని,రైతులు పొలాలు ఎక్కడ కూడా ఎండి పోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,నీటిపారుదల శాఖ ఈఈలు మంథని బల రామయ్య,పెద్దపల్లి శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్డీఎఫ్ నిధులతో గ్రామాల కుల సంఘాల అభివృద్ధి

భీమారం,ప్రభాతవార్త :

వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎస్డిఎఫ్ నిధులు భీమారం మేడిపల్లి మండలాలకు ఒక కోటి 55 లక్షలు మంజూరు చేసిన కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఉపాధ్యాక్షులు తోకల నర్సయ్య.సోమవారం భీమారం మండలంలోని పలు గ్రామాలు గోవిందారం పసునూరు మోత్కురావుపేట రాజలింగంపేట గ్రామాలలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేసిన ఎస్‌డిఎఫ్ నిధులు ప్రొసిడెంగ్ కాపీని మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి మండల ఉపాధ్యాక్షులు తోకల నర్సయ్య జిల్లా ఉపాధ్యాక్షుడు ఉరుమడ్ల లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరటి మల్లేశం యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు పుల్లూరి దేవయ్య చేతుల మీదుగా ప్రొసిడెంగ్ కాపీలను ఆయా కుల సంఘాలకు అందజేయడం జరిగింది.గోవిందారం గ్రామంలో గంగపుత్ర సంఘంకు 2 లక్షలు,మున్నూరుకాపు సంఘంకు 2 లక్షలు,పెరుక సంఘంకు 2 లక్షలు,రాజలింగంపేట గ్రామంలోని మహిళ సంఘంకి 4 లక్షలు,గంగపుత్ర సంఘానికి 3 లక్షలు పసునూరు గ్రామంలోని ఎస్సీ,మహారాజుల సంఘానికి మూడు లక్షల ఎస్సీ,లంబాడి సంఘానికి 3 లక్షలు,మోత్కురావుపేట గ్రామంలోని ముదిరాజ్ సంఘానికి 3 లక్షలు పెరుక సంఘానికి 3 లక్షల నిధుల ప్రొసిడెంగ్ కాపీలు వారి వారి సంఘాల పెద్ద



మనుషులకు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా ఆయా కుల సంఘాల వారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవిందారం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్ చీపిరిశెట్టి లింగయ్య ప్యాట వెంకటేష్ నరహరి తోట అనిల్ చందు తిరుపతి వెంకటేష్,పసునూరు గ్రామంలోని గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్ మాజీ సర్పంచులు,మాలోతు లచ్చనాయక్,దాసరి గణేష్ లింగమూర్తి,అద్దినీవే అజయ్ రమేష్,మోత్కురావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు మధు,మాజీ సర్పంచ్ దుంపేట నర్సయ్య,దామోదర్ రాజలింగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్,ఆదిరెడ్డి భూమయ్య,వివిధ గ్రామాల కుల సంఘాల పెద్దమనుషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేస్తా : బుర్ర రవితేజ గౌడ్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గానికి చెందిన బుర్ర రవితేజ గౌడ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్‌గా కొనసాగుతుండగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్య నిర్వహక కమిటీ సభ్యునిగా నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి.



ఈ మేరకు నియామక పత్రాన్ని ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా రవితేజ గౌడ్ మాట్లాడుతూ తన మీద నమ్మకముంచి బాధ్యత ఇచ్చిన మధుయాష్కికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కరీంనగర్ ఎంపీ స్థానాన్ని గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో చివరి భూములకు చేరుతున్న సాగునీరు





– జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

శ్రీరాంసాగర్ ఆయకట్టు చివరి భూముల రైతులు కాలువల ద్వార సాగునీటికి ఇబ్బందులు పడకుండా మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ చూపి ఎస్సారెస్పీ కాలువల ద్వార ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకున్నాడని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన గుండారం రిజర్వాయర్ నుండి కాలువలకు నీటిని విడుదల చేసిన క్రమాన్ని జిల్లా కలెక్టర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించటానికి మంత్రి శ్రీధర్‌బాబు అనేక విధాలుగా కృషిచేశాడని శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నుండి నీటిని విడుదల చేయించటంతో పాటు అవి చివరి భూములకు చేరేవిధంగా అధికారులతో అదేవిధంగా జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లతో ఎప్పటి కప్పుడు మాట్లాడుతూ సాగునీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ కాలువల ద్వార నీటిని చివరి భూముల వరకు అందించటానికి కృషి చేశాడన్నారు. కాలువల ద్వార వస్తున్న నీటినికి మంథని మండలం ఆయకట్టు చివరి భూముల రైతులు అదికారులు సమన్వయంతో ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా సంబంధిత అధికారులు పైనుండి కాలువల దా ్వర నీరు సక్రమంగా వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. మంథని డివిజన్‌లోని ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంటు ఎంపి టికెట్ మాదిగలకే కేటాయించాలి

– రోజురోజుకు బలపడుతున్న మాదిగల ఐక్యత

– కాం గ్రెస్ పార్టీ ఇంతవరకు మాదిగలకు టికెట్ ఇవ్వలేదు

మంథని - ప్రభాతవార్త

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది సమీకరణాలు మారుతున్నాయి. దీనిలో భాగంగా అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడ్ స్థానాన్ని ఈ సారి కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగ జేఏసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టా నాన్ని కోరుతుంది. పెద్దపల్లి నుండి ఇంతవరకు మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటా యించలేదని ఈ సారి మాదిగలకు టికెట్ కేటాయించాలని పార్లమెంటు పరిధిలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారు లెక్కలతో సహా అధిష్టానం దృష్టికి తీసు కెలుతున్నారు. రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వు స్థానాల్లో నాగర్‌కర్నూల్, వరంగల్, పెద్దపల్లి పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. కాగా పెద్దపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించలేదు. మాల సామాజజిక వర్గానికి మాత్రమే టికెట్ కేటాయిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పెద్దపల్లి ఎంపి టికెట్ కేటాయించటంతో అధికార కాంగ్రెస్ పార్టీ మాదిగ సమాజిక వర్గానికి టికెట్ కేటాయించాలని వారు కోరుతున్నారు. మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ గెలుపు నల్లేరుపైన నడకలా ఉంటుందని అత్యధిక మెజార్టీతో తాము తమ మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని గెలిపించుకుంటామని వారు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. కాగా కాంగ్రెస్‌పార్టీ కూడ మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించే విషయాన్ని సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే రాష్ట్ర మంత్రి శ్రీదర్‌బాబు అను చరుడు, అధిష్టానం అశీస్సులు ఉన్న పారిశ్రామిక వేత్త స్థానికుడు ఆసంపల్లి శ్రీనివాస్ పేరును పరిశీలించనున్నట్లు తెలిసింది. అదేవిధంగా మాజీ ఎంపి డాక్టర్ చెలిమెల సుగుణకుమారి కూడ ఎంపి టికెట్‌కు ధరఖాస్తు పెట్టుకున్నను ఆమె గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో లేదని ఎంపి పదవి అయిపోయిన తరువాత ఇతర దేశాల్లో ఉంటూ తన వ్యాపారాలు చూసుకుందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధిస్టాన వర్గం ఆసంపల్లి శ్రీనివాస్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి.

# మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## మున్నూరుకాపు సంఘ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.కొండ దేవయ్య

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం మాట ఇచ్చి తప్పింది అని మున్నూరుకాపు సంఘ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌విఎల్ఆర్ గార్డెన్‌లో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకోసం సోమవారం జిల్లా అధ్యక్షులు బాదినేని రాజేంధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాష్ట్రజిల్లా మండల గ్రామ సంఘాల కమిటీ సభ్యులు తమకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరిన,గత ప్రభుత్వం కార్పొరేషన్ ఇవ్వలేదని,మూడు ప్రదాన పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరేషన్ ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టాలని కోరామని,టిఆర్ఎస్ పార్టీ,భారతీయ జనతా పార్టీ మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఇస్తానని మేనిఫెస్టోలో కూడా పెట్టలేదు కానీ కాంగ్రెస్‌పార్టీ హామీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 80 రోజులు అవుతుందని




కావున పార్లమెంట్ ఎన్నికల ముందు మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య,జిల్లా అధ్యక్షులు బాదినేని రాజేంధర్,ప్రధాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్, కోశాధికారి దీటిఅంజయ్యపటేల్, ఉపాద్యాక్షులు సిరిపురం రాజేశం,కార్యదర్శి బారతపు లింగారెడ్డి,అమిరిశెట్టి మల్లారెడ్డి,మార్గం నర్సారెడ్డి, అంగలి రాజన్న,ములాసపు రాజన్న, సలహాదారులు హరి అశోక్‌కుమార్,వొడ్నాల రాజశేఖర్, కీలగడ్డ గంగన్న,చిట్ల రవి,చెదలు సత్య నారాయణ, పడాల తిరుపతి, జంగిలి చంద్రమౌళి, మరాఠీ సత్తన్న, కొమిరెడ్డి, లింగారెడ్డి, పాము సత్యనారాయణ, ముద్దం నాగరాజు, ఎనుగుల రాజేందర్,రామిడి మల్లయ్య, మామిడి సాగర్,ఎమ్‌డిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి,యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్,కార్యదర్శి బొంగురాల రాజేష్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాసాల మల్లికార్జున్, చింతపండు మహేంధర్, మెగిలి సతీష్, రత్నాకర్, జన్ను సంతోష్,సిద్ధి దశరథం, తిరుపురం సాయికృష్ణ,కూతురు శేఖర్,సాయిని పాపన్న,సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ మంత్రివర్యులు జానారెడ్డిని కలిసిన గోరంట్ల శివరాం ప్రసాద్

నాగార్జునసాగర్, మార్చి 04,ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌కు చెందిన పూలే అంబేద్కర్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు గోరంట్ల శివరాం ప్రసాద్ సోమవారం నాగార్జునసాగర్‌లోని మాజీ మంత్రివర్యులు జానారెడ్డి నివాసంలో కలిసి ఆయనకు స్థానిక సమస్య లపై వినతి పత్రాన్ని అందించారని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వేసిన సిసి రోడ్లపై యువకులను వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు లోనవుతున్నారని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అలాగే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అన్నారు. ఆంధ్ర నుండి హైద్రాబాద్‌కు వెళ్ళే బస్సు అన్ని స్థానిక బస్టాండ్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించినట్లు తెలిపారు. దీనిపై సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈయనతోపాటు కాంగ్రెస్ నాయకులు జోజి ఉన్నారు.

# జ్యోతిర్ముడితో శ్రీశైలంకు బయలుదేరిన శివ స్వాములు

చౌటుప్పల్, మార్చి 4 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో మండలం రోజులుగా శివదీక్షా స్వాములు ప్రత్యేక పూజలు చేస్తూ మండలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం జ్యోతిర్ముడి కట్టుకుని శ్రీశైలంకు బయలుదేరారు. జ్యోతిర్ముడి యాత్రను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జెండా ఊపి ప్రాంరభించారు. అదే విధంగా శివ దీక్షా స్వాములకు పట్టణానికి చెందిన ఆరుట్ల శంకరయ్య పద్మ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, తోటి రమేష్, బీమగోని శ్రీరాములు, భారత్‌రాజ్ వెంకటరమణ, వీరమల్ల దాసు, సాయి, మధు, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

# లక్కారం చెరువులోకి గోదావరి జలాలను తరలించాలి : సిపిఎం

చౌటుప్పల్, మార్చి 4 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం చెరువులోకి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నింపాలని, తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం ప్రాజెక్టు నుంచి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ పార్కు స్థలాన్ని సర్వే చేసి అన్యాక్రాంతం కాకుండా హద్దురాళ్లు నాటాలన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి.పాషా, బొక్క బాలయ్య, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, స్వామి, ఈదయ్య, కృష్ణ, నర్సింహా, నెలికంటి నర్సింహా, గుణమోని రాములు, యాదయ్య, భిక్షపతి, శంకర్‌రెడ్డి, చింతల సత్తిరెడ్డి, సత్యం, శివ, ప్రశాంత్, శంకర్‌రెడ్డి, స్వామి, రాజు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం



పెగడపల్లి - ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో జరుగు శివరాత్రి ఉత్స వాలకు హాజరుకావా లని ఆలయ కమిటి వారు సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు భూమాడి గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచయ్య, నాయకులు బుర్ర రాములు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, మేరుగు శ్రీనివాస్, గండ్రవెంకట్ రావు, గంగుల కొమురెల్లి, చెట్ల కిషన్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు ఉన్నారు.


## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- పశు వైద్యశాల అధికారి మాధవ రావు



శంకరపట్నం, ప్రభాత వార్త:
పాడి పశువుల పెంపకందారులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని పశువుల రక్షణ చేపట్టాలని మొలంగూర్ పశు వైద్యశాల అధికారి మాధవ రావు పశువుల పెంపకందారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మార్చి నెల చివరి వరకు మండల పరిధీలోని అన్ని గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో పశువుల పెంపకం దారులు పశువులకు టీకాలు వేయించాలని, సోమవారం మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో 180 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఉచిత పశు వైద్య శిబిరంలో వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది అమీర్ ఖాన్, గోపాలమిత్రులు శ్రీనివాస్, స్వామి, పశువుల పెంపకం దారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



శంకరపట్నం, ప్రభాత వార్త:
శంకరపట్నం మండలం బిఎస్పి పార్టీ అధ్యక్షుడు దేవున భాస్కర్ వివాహానికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కరీంనగర్ పట్టణంలో జరిగిన మండల అధ్యక్షుడు భాస్కర్ వివాహ వేడుకలకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిషాని రామచంద్రం, మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, రెడ్డి సంఘం ఉత్తర తెలంగాణ జిల్లా ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి సంజీవ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు గాజుల స్వామి, మొలుగూరి వేణుగోపాల్ గౌడ్, మాతంగి శ్రీనివాస్, సాగర్, బిఎస్పి పార్టీ జిల్లా మండల నాయకులు భాస్కర్, అభిమానులు పాల్గొన్నారు.

## 5వేల కోట్లతో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రాష్ట్రంలో 40లక్షలకు పైగా కాపులు
- మున్నూరు కాపుల్లో చైతన్యం రావాలి
- రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్



పెద్దపల్లి, ప్రభాతవార్త.
రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న మున్నూరు కాపులకు ఆశించిన రీతిలో ప్రయోజనాలు ప్రభుత్వాల నుంచి అందడం లేదని, మున్నూరు కాపుల్లో చైతన్యంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవయ్య మాట్లాడారు. రూ.5వేల కోట్లతో మున్నూరు కాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 లక్షలకు పైగా మున్నూరు కాపులు ఉన్నారని, రాష్ట్ర జనాభాలో 24శాతం ఉన్న కాపులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బలమైన కులంగా ఉన్న కాపులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదని, కాపుల అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు లేవని అన్నారు. మున్నూరు కాపు బాల బాలికల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపు యూత్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ కాపులను రాజకీయాల్లో ఎదగకుండా అణిచివేస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన ఇప్పటి వరకు ఒక్క మంత్రి పదవీ కూడా ఏ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కాపుల కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అన్నారు. మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య, వాణి, జిల్లా కార్యదర్శి తూముల శ్రీనివాస్, కాపు అభివృద్ధి ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి, రాష్ట్ర యువత అధ్యక్షుడు బండి సంజీవ్, రాష్ట్ర యువత కన్వీనర్ చింతపండు మహేందర్, ఆకుల స్వామి వివేక్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, గ్రేటర్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ పటేల్, మంథని నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఆకుల కిరణ్, పుప్పాల దేవేందర్, మాదాసు శంకర్, వునుకొండ తిరుపతి, పూదరి కిషన్, దాసరి రాజేశం, మొగిలి సతీష్, గాండ్ల రవి, ఒదెల రాజు, తోట రమేష్, గురిజాల లచ్చన్న, రాజన్న, గాండ్ల వెంకన్న, గాండ్ల నర్సింగ్, చింతపండు స్వామి, కందునూరి అంజయ్య, కందుల అశోక్, గాండ్ల వెంకన్న తదితరులున్నారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## అట్టహాసంగా గాయత్రి విద్యానికేతన్ ఆనందోత్సవ్ 2024



పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ వార్షికోత ్సవం (ఆనందోత్సవ్ 2024) వేడుకలు ఆదివారం రోజు అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, విశిష్ట అతిథులుగా కేతిరి సుధాకర్ రెడ్డి, నాదమనుల రామారావు, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పా ఒడెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్‌లు జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లెంకి శ్రీనివాస్ 2008లో ఈ గాయత్రి స్కూల్‌ను స్థాపించి, అంచెలంచెలుగా ఎదిగి ఎందరో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతోపాటు నేటి ఆధునిక సమాజంలోని పోటీని తట్టుకునేలా వారిని ప్ర ోహ విద్యార్థులను కేవలం చదువుపై మాత్రమే శ్రద్ధ పెట్టకుండా వారిలో దాగున్న నైపుణ్యా లకు మెరుగు దిద్దాలన్నారు.

## "నారి శక్తి వందన్ అభియాన్" కరపత్రాల ఆవిష్కరణ



కోరుట్ల, ప్రభాతవార్త
పట్టణంలోని 13వ వార్డులోని భీమునిదుబ్బలో "నారి శక్తి వందన్ అభియాన్ " కార ్యక్రమ కరపత్రాలను జగిత్యాల జిల్లా ఇంచార్జి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమలతోనే మహిళ జోడీ - మరొక్కసారి ప్రధాని మోదీ అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారి శక్తి అభియాన్ కన్వీనర్ సుదవేని మహేష్, 143బూత్ అధ్యక్షురాలు సుదవేని కీర్తన, సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్, కస్తూరి లక్ష్మీనారాయణ, చెట్లపల్లి సాగర్, సాయికృష్ణ, గుగ్గిళ్ల తుక్కారాంగౌడ్, పంచరి విజయ్, వెంకటరెడ్డి రాజు, మహిళలు లత, సారిక, జ్యోతి, వర్షిత, దివ్య, సుగుణ, సుప్రజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే సత్యనారాయణ పర్యటన



శంకరపట్నం, ప్రభాత వార్త:
నేడు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజ కవర్గంలోని శంకరపట్నం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి శంఖుస్థాపనలు ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంగళవారం ఉదయం శంకరపట్నం మండలంలోని ముత్తారం గ్రామంలో యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవం, గద్దపాక గ్రామంలో ముస్లీంల కబ్రాస్థాన్ కు కాంపౌండ్ వాల్ శంఖుస్థాపన అనంతరం కేశవపట్నం శివారులోని వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎరడపల్లి గ్రామంలోని ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ జాతర లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.

## ఒకరి నేత్రదానం.. మరో ఇద్దరికి చూపు



ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల గ్రామానికి చెందిన రామినేని మల్లమ్మ (75) మృతి చెందగా ఆమె నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులకు అంగీకరించగా ఎల్‌విపి గోదావరిఖని ఐ బ్యాంక్ టెక్నిషియన్ లక్ష్మణ్ ద్వారా నేత్రాలను సేకరించి ఐ బ్యాంక్‌కు తరలించారు. దు:ఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుట కు ముందుకు వచ్చిన కుమారుడు, కోడలు శ్రీనివాస్ భాగ్యలక్ష్మి, కూతుర్లు, అల్లుండ్లు భాగ్యలక్ష్మి సత్యనారాయణ, సారక్క లింగయ్య కు నేత్రసేకరణ చేసిన ఎల్‌విపి లక్ష్మణ్ కు, ప్రోత్సహించిన అల్లం సతీష్ లకు సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, పృధ్వీరాజ్, వాసు, సారంగం, కె. మల్లేశం, వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, వెంకటేష్, రామగుండం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా, అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్, త్రివేది అభినందనలు తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి





**- ప్రజావాణి ఫిర్యాదులు 50 - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోని నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ దివాకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన పిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 పిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్‌కుమార్, ఎన్.శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వం చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఉపాధి కల్పన ప్రధాన అంశంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించుకుంటూ ప్రజలకు మరింత ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో మహిళా సంఘాలకు చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఉపయోగపడే విధంగా హైస్పీడ్ కుట్టు మిషన్‌ను అందిస్తున్నామని, దీని ద్వారా రోజు మరింత వేగంతో పని చేసి ఎక్కువ బట్టలు కుట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో మహిళా సంఘాలలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన నలుగురు మహిళలకు ఒక్కొక్కరికి సుమారు 25వేల రూపాయల విలువజేసే హైస్పీడ్ కుట్టు మిషన్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఆర్‌బిఐ ద్వారా జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన జడ్పిహెచ్ఎస్ పెద్దపల్లి విద్యార్థి తాజ్‌బేగ్, జడ్పిహెచ్ఎస్ ధర్మారం విద్యార్థిని జి.సాత్విక, జడ్పిహెచ్ఎస్ రాగినేడు విదార్థిని కె.నందినిలను కలెక్టర్ అభినందిస్తూ 2వేల రూపాయల చెక్కులను అందించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిజిఎం అపర్ణ రెడ్డి, ఎల్‌డిఎం వెంకటేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దు

**- ఎప్పటికప్పుడు పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**- ప్రజావాణి కార్యక్రమానికి 429 అర్జీలు**





**కరీంనగర్, ప్రభాతవార్త:** వివిధ సమస్యలపై బాధితులు అందిస్తున్న ప్రజావాణి అర్జీలను అధికారులు పెండింగ్‌లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి అర్జీలను స్వీకరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు ప్రజావాణి, ప్రజాపాలన అర్జీలను ఆన్‌లైన్ చేయాలని పేర్కొన్నారు. పేదల సమస్యలను పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పించాలని తెలిపారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై వారం వారం ప్రత్యేక రిపోర్టు ఇవ్వాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 429 అర్జీలు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ కార్యాలయానికి 43, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 44, కొత్త పెల్లికి 33, మానకొండూరు 31, శంకరపట్నం 22, వీణవంక 22, చొప్పదండి 19, గంగాధర తహసిల్దార్ కార్యాలయానికి 17, కరీంనగర్ ఆర్డివో కార్యాలయానికి 11, డిపిఓ కార్యాలయానికి 21, ఎన్పీడీసీఎల్ఎస్ఈ కార్యాలయానికి 10, జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి 10, వారధి కార్యాలయానికి 12 అర్జీలు వచ్చాయి. మిగతావి పలు సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్‌కుమార్, ఆర్డిఓ కే.మహేశ్వర్, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**చేనేత స్టాల్ పరిశీలన...** కలెక్టరేట్ ఆడిటోరియం సమీపంలో ఏర్పాటు చేసిన చేనేత, జౌళి శాఖ స్టాల్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల విక్రమయంపై వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం చేనేత స్టాల్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌఇ శాఖ ఏడీ హరిచరణ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# పోస్టాఫీస్‌లో ఆధార్ సేవ కేంద్రం ప్రారంభం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి ప్రజల సౌకర్యార్థం పెద్దపల్లి పోస్టాఫీస్‌లో నూతనంగా ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం అయ్యింది. సోమవారం జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ పి.ప్రభాకర్ హాజరయ్యారు. ప్రారంభోత్సవం తరువాత ఆయన మాట్లాడుతూ చుట్టూ పక్కల ప్రజలు ఎవరూ గానీ తమ ఆధార్ కార్డులో ముబైల్ నెంబర్ మార్పునకు, అడ్రెస్ మార్పునకు, నూతనంగా ఆధార్ తీసుకునేందుకు పెద్దపల్లి పోస్టాఫీస్‌ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్‌పి సునీల్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ పెద్దపల్లి నరేష్, పోస్ట్ మాస్టర్ కొమురయ్య, వికాస్, స్వామి తదితరులున్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జెవి.శ్యాం ప్రసాద్ లాల్ ప్రజల ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజలు ఇచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించండి

**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** ధరణి పెండింగ్ కేసులను తహసిల్దార్‌లు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ధరణి పెండింగ్ కేసులపై జిల్లాలోని తహసిల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి పెండింగ్ ఫైల్‌లను త్వరగా క్లియరెన్స్ చేయాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజావాణి, ప్రజాదర్బార్ విన్నపాలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి తహసిల్దార్ లందరూ హాజరుకావాలని పేర్కొన్నారు. ఎప్పటి సమస్యలను అప్పుడే పరిష్కరించాలని, నెలల తరబడి ఉంచుకోవద్దని సూచించారు. సమస్యలు పరిషన్కరించకుండా నిర్లక్ష్యంగా ఉంటూ, లేనిపోని ఇబ్బందులు పడవద్దని పేర్కొన్నారు. ఫైల్స్ క్లియరెన్స్, పలు అంశాలపై సుదీర్ఘంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, డిపిఓ రవీందర్, ఆర్డీఓ కే.మహేశ్వర్, వివిధ మండలాల తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

